

రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి మరియు బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి గారిని మంగళవారం ఆయన నివాసంలో నిజాంపట్నం జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కి నర్రా సుబ్బయ్య చిరు సత్కారం
–విజయవాడ,అక్టోబరు 21 (వార్తాప్రభ) :

# దేశానికి నిజమైన హీరోలు పోలీసులే

- పోలీసుల సంక్షేమం మా బాధ్యత
- సురక్షిత సమాజ నిర్మాణంలో పోలీసుల పాత్ర అమూల్యం
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్





**అమలాపురం,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయక రేయింబవళ్లు దేశానికి సేవలు అందిస్తున్న పోలీసులే నిజమైన హీరోలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థూపం వద్ద పుష్పగుచ్చలు ఉంచి పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం "అమరులు వారు" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ దేశ సంరక్షణ, శాంతిభద్రతల కోసం రాత్రి, పగలు,ఎండ,వాన లెక్కచేయకుండా శ్రమిస్తున్న పోలీసులందరికీ రుణపడి ఉంటామన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. పోలీసులుగా బాధ్యత నిర్వహిస్తున్న వారికి నూతన ఉత్సాహం స్ఫూర్తిని నింపేందుకు, అమరులైన వారిని స్మరించుకునేందుకు ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకుంటున్నామన్నారు. పోలీసుల త్యాగాన్ని,వీరోచిత పోరాటాలను స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించడం మన బాధ్యత అన్నారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 191 మంది పోలీసులు విధి నిర్వహణలో వీరమరణం పొందగా, వీరిలో ఆంధ్రప్రదేశ్లో ఐదుగురు, కోనసీమ జిల్లాలో ఇద్దరు ఉన్నారన్నారు. అమరులైన అమలాపురం ఎస్ఐ అశోక్ కుమార్ కుటుంబానికి, కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంతో పాటు, జ్ఞాపికలను మంత్రి సుభాష్, జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఎస్పీ రాహుల్ మీనా చేతుల మీదుగా అందజేశారు. ఈరోజు మనమంతా ప్రశాంతంగా జీవిస్తున్నామంటే దాని వెనుక పోలీసుల కష్టం ఎంతో ఉందన్నారు. జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ 1959లో చైనా దురాక్రమనను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పి కొట్టినరోజని గుర్తు చేశారు. ఈ సమరంలో ఎంతోమంది సైనికులు అమరులయ్యారన్నారు. ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ పోలీసుల సంక్షేమానికి, భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంతో నేరాలు అదుపునకు, శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు, శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్, జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

# శ్రీకృష్ణాలయంలో శ్రీ లక్ష్మీదేవి కి ప్రత్యేక పూజలు





**పొద్దుటూరు, అక్టోబరు 21 (వార్తాప్రభ) :** కడప జిల్లా ప్రొద్దుటూరు యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు నడిబోడ్డున ఉన్న శ్రీకృష్ణ ఆలయంలో దీపావళి శుభ సందర్భంగా శ్రీకృష్ణాలయంలో అక్టోబర్ 20, సోమవారం సాయంత్రము లక్ష్మీదేవి పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీకృష్ణాలయ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యుల దంపతులతో పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణాలయ అధ్యక్షులు దాసరి బాలసుబ్బరాయుడు యాదవ్, గౌరవాధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ మరియు కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు.

# మినీ గురుకులంలో ఘనంగా దీపావళి పండగ..

- విద్యార్థినులు మధ్య దీపావళి జరుపుకున్న శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్



**గూడూరు,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** శ్రీ కృష్ణ సేవా సంస్థ అధ్యక్షుడు మరియు తిరుపతి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బండి.శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్ ) దాతృతమ్ తో ఆదివారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల( మినీ గురుకులం ) నందు దీపావళి పండుగను పిల్లలతో కలిసి జరుపుకోవడం జరిగింది. విద్యార్థినుల చేత టపాకాయలు కాల్చి సంతోషంగా ఉండాలని తెలుపుతూ పిల్లలకు మయూరి శ్యామ్ యాదవ్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ పిల్లలు అందరూ ఈ దీపావళి పండగను ఎంతో ఆనందంగా జరుపుకొంటారనీ, మీరు ఇంటి దగ్గర లేని కారణంగా దీపావళి పండుగ నాడు మీరు కూడ సంతోషం గా దీపావళి పండుగను జరుపుకొని సంతోషంగా ఉండాలని ఆలోచన తో దీపావళి పండుగను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థినులు అందరూ ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి వచ్చినప్పుడే మీకు సమాజంలో గౌరవం లభిస్తుందని, మీకు లభించే గౌరవం ద్వారానే మీ తల్లిదండ్రులకు కూడా సమాజంలో గౌరవం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునులు అంకమ్మ , చంద్ర మరియు విద్యార్థునులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో ఆధార్ సేవలు విస్తృతం - ఎంపీడీవో చిన్న రాట్నాలు



**విస్సన్నపేట,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలలో 23వ తేదీ నుండి 30వ తేదీ వరకు సమాచారం ఇచ్చిన పాఠశాలలో ఆధార్ సేవలను విస్తృతంగా అందించడం జరుగుతోందని ఎంపీడీవో చిన్న రాట్నాలు మీడియా సమావేశంలో తెలియజేశారు. సుదీర్ఘకాలంగా ప్రభుత్వ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు ఆధార్ తప్పు ఒప్పులను సరి చేసేందుకు విద్యార్థిని విద్యార్థులు చదువుకునే పాఠశాలకు వెళ్లి ఆధార్ సేవలను అందించటం గొప్ప వరమన్నారు. తల్లికి వందనం కార్యక్రమంనకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి విద్యా సంవత్సరం విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలకు సొమ్ము జమ సాపాల్యాలను పొందవచ్చు అన్నారు. చదువుకునే ప్రతి విద్యార్థికి ఆధార్ సమస్య ఉండకుండా ఉండేందుకే ప్రభుత్వ పరంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎంపీడీవో చెప్పారు. పాఠశాలలకు మండల విద్యాశాఖ ద్వారా అందుకున్న ఆ తేదీల సమాచారం ప్రకారం ఆధార్ తప్పులను సరి చేయించే దిశలో భాగంగా సంబంధిత పాఠశాలల యాజమాన్యం సహకరించాలని ఎంపీడీవో ఆదేశాలు జారీ చేశారు.

# జర్నలిస్టులకు ఎమ్మెల్యే కొండబాబు కొండంత అండ...!

- సంక్షేమంపై ఎమ్మెల్యే సేవలు అభినందనీయం
- క్రేకర్స్ పంపిణీపై కాకినాడ ప్రెస్ క్లబ్ హర్షం



**కాకినాడ,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** ప్రశాంతతకు, భద్రతకు మారుపేరుగా గుర్తింపు పొందిన కాకినాడ నగరాన్ని సరికొత్త రూపు రేఖలతో అభివృద్ధి బాట పట్టించారు ఆయన. స్మార్టు సిటీ పథకంతో నగర రూపు రేఖలు మార్చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఆయన రూపొందించిన యాక్షన్ అండ్ మాస్టర్ ప్లాన్ తో ఇప్పుడు కాకినాడ నగరం అతి సుందరంగా తయారైంది. కాకినాడను అన్ని రంగాలలో అభివృద్ధి వైపు పరుగులు పెట్టించిన ఘనత కూడా ఆయనకే దక్కుతుంది. రాజకీయంగా మూడు దఫాలు ఎమ్మెల్యేగా విజయకేతనం ఎగురవేసి ఆయన తిరుగులేని...ఎదురులేని నేత గా స్థానం సంపాదించుకున్నారు. ఆయన ఎవరో అనుకుంటే పొరపాటు పడ్డట్టే...! చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరినీ అక్కున చేర్చుకుని ఆప్యాయం గా చిరు నవ్వుతో పలకరించే కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరావు అనే కొండబాబు. ఇప్పుడు ఆయన మీడియాపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ఎమ్మెల్యే కొండబాబు పని చేస్తున్నారు. గత ఎమ్మెల్యే ఐదేళ్ల పాలనలో ఒక వర్గం జర్నలిస్టులకు కొమ్ము కాస్తూ...మరో వర్గాన్ని దూరంగా పెట్టారు. ఒక వర్గం వైసీపీ గాను, మరో వర్గం తెదేపా గాను ముద్రవేశారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా ఎమ్మెల్యే జాగ్రత్త పడుతున్నారు. ఇరు వర్గాలను సమన్వయం చేసుకుంటూ తనదైన శైలిలో ఎమ్మెల్యే కొండబాబు ముందుకు సాగుతున్నారు. జర్నలిస్టులకు నేనున్నానంటూ ప్రతీ సమస్యలోనూ.....ప్రతీ సందర్భంలోనూ మనోధైర్యాన్ని నింపుతూ అడుగులు ముందుకు వేస్తున్నారు. ఉన్నది ఉన్నట్టుగా నిజాన్ని నిర్భయంగా పత్రికల్లో రాసి సమాజాభివృద్ధికి పాటుపడాలి అని, ఇందుకు నా సహాయం సహకారాలు ఎల్లప్పుడూ ఉంటుందని మనోధైర్యాన్ని నింపుతూ భుజం తడుతున్నారంటే జర్నలిస్టుల పట్ల ఎమ్మెల్యే కొండబాబుకు ఏ స్థాయిలో ఆదరాభిమానాలు ఉన్నాయో చెప్పకనే తెలుస్తుంది. కాకినాడ సిటీ నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నారు. ఈ నేపధ్యం కాకినాడ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేకు కాకినాడ ప్రెస్ క్లబ్ ప్రత్యేకమైన లిఖితపూర్వక విజ్ఞాపన చేసింది. దీపావళి పండుగ సందర్భంగా ప్రతీ ఏటా డిసిఎంఎస్ కాకినాడ జర్నలిస్టులకు దీపావళి బాణసంచా ను టోకెన్ల ద్వారా పంపిణీ చేసేవారని...అయితే ఈ విధానానికి కొంత మంది రాజకీయ నాయకులు అడ్డుకట్ట వేయడంతో జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని గత ఏడాది ఎమ్మెల్యే కొండబాబు దృష్టికి కాకినాడ ప్రెస్ క్లబ్ తీసుకొచ్చింది. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మీకు నేనున్నాను,ప్రతీ సందర్భంలోనూ మీకు అండగా ఉంటాను అని బరోసా కల్పించి ఆ దిశగా ఎమ్మెల్యే చర్యలు చేపట్టారు. గత రెండేళ్లుగా కాకినాడ జర్నలిస్టులకు దీపావళి మందుగుండు సామగ్రి పంపిణీ చేసే విధానానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. దీపావళి సందర్భంగా ఈ ఏడాది క్రేకర్స్ తో పాటుగా ఖర్జూరంను జర్నలిస్టులకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ నాయకులు బచ్చు శేఖర్,అమన్ జైన్ సంయుక్తంగా అందజేయడంపై కాకినాడ ప్రెస్ క్లబ్(రిజిస్టర్ నెంబర్ 383/2021) ఎమ్మెల్యే కొండబాబు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. ఎమ్మెల్యే పని తీరు పట్ల కాకినాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అచ్యుత రామారావు(వార్త రామారావు),కార్యదర్శి శోభన్ బాబు,కోశాధికారి శ్రీనివాసరావు, పలువురు క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**గానుగ పాడు (తిరువూరు రూరల్ ),అక్టోబరు 21 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గానుగ పాడులో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం పాఠశాల పూర్వ ఆంగ్ల ఉపాధ్యాయుడు యం. రాం ప్రదీప్ సౌజన్యంతో ఇంగ్లీష్ స్టడీ మెటీరియల్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కె. బాబా సాహెబ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్. వి. బి రాజేంద్ర ప్రసాద్,ఎస్. రామారావు, వి. భూపతి, డి. సుదర్శన్, బి. రాము, ఎం. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖప్రజ్ఞాశాలి డా.తురగా



**కాకినాడ,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** కవి, కళాకారుడు డా.తురగా సూర్యారావు బహుముఖప్రజ్ఞాశాలి అని జేఎన్టీయూకే వీసీ సియేస్ఆర్కె. ప్రసాద్, సినీ దర్శకుడు వి.సముద్ర కొనియాడారు. జేఎన్టీయూకేలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో సూర్యారావును శాలువా కప్పి జ్ఞాపికతో సముచితరీతిన సత్కరించారు. కళాకారుడిగా ఆయన గుర్తింపు పొందారని అన్నారు. విశ్రాంత జీవితంలో కూడా సమాజసేవ, కళాపోషణ చేయడం అభినందనీయమని అన్నారు. తనకు జరిగిన చిరు సత్కారానికి సూర్యారావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైల్వే, ఎన్హెచ్ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టిపెట్టండి

– జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ



**విజయవాడ,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** విస్తృత ప్రజాప్రయోజనాలతో ముడిపడిన రైల్వే, జాతీయ రహదారులు (ఎన్హెచ్) ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టిపెట్టాలని.. భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఇలక్కియ మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. జిల్లా పరిధిలోని రైల్వే, ఎన్హెచ్ ప్రాజెక్టులకు సంబంధించిన స్థితిగతులపై సమీక్షించారు. భూ సేకరణలో పురోగతిపై చర్చించారు. ఆర్వోబీ, ఆర్యూబీ వంటి రైల్వే ప్రాజెక్టులతో పాటు జాతీయ రహదారుల గ్రీన్ ఫీల్డ్ అలైన్మెంట్, అవుటర్ రింగ్ రోడ్డు తదితరాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి మార్గదర్శకాలకు అనుగుణంగా మంజూరైన ప్రాజెక్టులను వేగవంతం చేయాలని.. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పనుల్లో పురోగతి చూపాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్య ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలని.. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడంలో క్రియాశీలంగా వ్యవహరించాలని జేసీ ఇలక్కియ స్పష్టం చేశారు. సమావేశంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా గన్నవరం లో ముగిసిన ఖో ఖో జట్టు శిక్షణ కార్యక్రమం





**గన్నవరం,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ఖో ఖో సంఘం ఆధ్వర్యంలో గత వారం రోజులుగా గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం లో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ మహిళల ఖో ఖో జట్టు మంగళవారం నాడు శిక్షణా కార్యక్రమం పూర్తి చేసుకుంది. జట్టు కు టి. శ్రీనివాస రావు, షేక్ మీరా సాహెబ్ శిక్షణ ఇచ్చారు. అనంతరం కర్ణాటక రాష్ట్రం దార్వాడ్ లో ఈ నెల 24 నుండి 26 వరకు జరిగే సౌత్ జోన్ ఖో ఖో పోటీలకు ఆంధ్రప్రదేశ్ మహిళా జట్టు బయలు దేరింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఖో ఖో సంఘం అధ్యక్షులు టి.యస్.ఆర్ కే.ప్రసాద్ మాట్లాడుతూ జట్టు క్రమ శిక్షణ తో పోటీలలో పాల్గొని విజయంతో తిరిగి రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో శిక్షకుడు శ్రీనివాసరావు, గన్నవరం బాలుర ఉన్నత వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్ పాల్గొన్నారు. కాగా మహిళా జట్టు.... కే. కుమారి (కృష్ణా) కెప్టెన్ కే ఓద్వ (కృష్ణా) పి. చక్ర అనూష (తూర్పుగోదావరి) జి. పావని (తూర్పు గోదావరి) బి. శిరీష (విశాఖ) పి. హేమ (విశాఖ) జె శ్రావణి (విజయనగరం) యస్. పావని (ప్రకాశం) యు. నాగ మల్లేశ్వరి (ప్రకాశం) యు. శశికళ (ప్రకాశం) యం సఖియ (ప్రకాశం) ఆర్ యశోద (ప్రకాశం) బి. గుణవతి (శ్రీకాకుళం) పి. అమృత (శ్రీకాకుళం ) కే. కీర్తన (చిత్తూరు ) ఉన్నారు. ఈ జట్టు కోచ్ గా టి. శ్రీనివాసరావు (కృష్ణా) మేనేజర్ గా లత (శ్రీకాకుళం) వ్యవహరిస్తున్నారు.

# ఉపయోగించడం లేదు...నెలల తరబడి చెట్టు కిందే...!

-కవులూరు గ్రామ పంచాయితీలో నిరూపయోగంగా ట్రాక్టర్





**జి.కొండూరు,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** స్వచ్ఛభారత్, స్వచ్ఛ హీ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామాలను స్వచ్ఛతగా తీర్చిదిద్దేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామా లలో ప్రతి ఇంటి నుంచి తడి చెత్త-పొడి చెత్త సేకరణకై కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి గ్రామ పంచాయతీలకు ఎలక్ట్రిక్, డెసెల్ వాహనాలను అందచేయడం జరిగింది. అయితే ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు మండల పరిధిలోని కవులూరు గ్రామ పంచాయితీ కి లక్షల రూపాయలు హెచ్చించి అందించిన ట్రాక్టర్ ను వాడకుండా నెలల తరబడి ఆ గ్రామంలో ఒక చెట్టుకింద నిరుపయోగంగా ఉంచారు. ట్రక్ గ్రామ సచివాలయం ఆవరణలో ఉంది. మరోవైపు కౌలూరు గ్రామంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు. ఈ విషయంపై కార్యదర్శిని వివరణ కోరెందుకు ఫోన్ చేయగా ఆమె అందుబాటులో లేరు. ఎంపీడీవో ను బివి రామకృష్ణ నాయక్ ను వివరణ కోరగా సెక్రటరీ సెలవేమీ పెట్టలేదని ఎందుకు రాలేదో తెలియదన్నారు.

# బాబు విజనరీ కాదు.. 'విష'నరీ

- వీధికో బెల్టు షాపు విజనరీనా?
- తలసరి ఆదాయం పడిపోతున్నా చంద్రబాబుకు పట్టదా..
- ప్రజల దృష్టి మరల్చేందుకే జగన్ పై ఆరోపణలు..
- వైఎస్సార్ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి..



**కాకినాడ,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** మాజీ ముఖ్యమంత్రి జగన్ పై అవకాశం దొరికినప్పుడల్లా సిఎం చంద్రబాబు విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి.. మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు తీరును ఎండగడుతూ పత్రికా ప్రకటన విడుదల చేసారు.. దీపావళీ పర్వదినం సందర్భంగా విజయవాడలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన చంద్రబాబు 2019 – 2024 మధ్య రాష్ట్రాన్ని రాక్షసుడు పట్టి పీడించాడని వ్యాఖ్యానించాడాన్ని నాగమణి తప్పుబట్టారు.. ఎన్నికల్లో ఏనాడు పొత్తు లేకుండా పోటీ చేసిన ధాఖాలు లేని చంద్రబాబు కూడా సింగిల్ గా విజయం సాధించిన జగన్ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేసారు.. ప్రతీ ఇంట్లో ఒక ఎంట్రప్రెన్యూర్ ఉండాలన్న చంద్రబాబు ప్రతీ గ్రామంలో నకిలీ మద్యం తయారు చేసే కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసారని మండిపడ్డారు.. ఇదీ బాబు గారి విజనరీ అంటూ దుయ్యబట్టారు.. వీధికో బెల్టు షాపు ఏర్పాటు చేసి రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతున్నా చంద్రబాబు విజనరీ ఏమైందని ప్రశ్నించారు.. గతంలో జన్మభూమి కమిటీల పేరుతో పేద ప్రజలను దొచుకుతిన్న నేపధ్యంతోనే ఆ నాడు ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పిన విషయం గ్రహించాలన్నారు.. రాష్ట్రంలో నాసిరకం నకిలీ మద్యం తయారీ కేంద్రాలపై చర్యలు తీసుకోకుండా ఆ వ్యవహారం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు జగన్ పై నోరు పారేసుకోవడం పారిపాటిగా మారిందన్నారు.. ఎన్నికల్లో ఓటమి పాలైతే రాక్షసులుగా అభివర్ణిస్తున్న చంద్రబాబు 2004, 2009, 2019 ఎన్నికల్లో ఓటమి పాలయినప్పుడు ప్రజలు ఆయన్ను ఏమని సంభోదించాలో కూడా ఆయనే చెప్పాలని పేర్కొన్నారు.. వైఎస్ జగన్ పరిపాలనలో గణనీయంగా పెరిగిన తలసరి ఆదాయం ఇప్పుడు చంద్రబాబు పాలన అమాతం పడిపోయందని.. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కిన ఏడాదిన్నర ప్రజలు గగ్గోలు పెడుతున్నారని తెలిపారు.. రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని ప్రగల్భాలు పలుకుతున్న చంద్రబాబు కుప్పలు కుప్పలుగా అప్పులు తెస్తూ ప్రజల నెత్తిన భారం వేస్తున్నారని మండిపడ్డారు



గన్నవరం మార్కెట్ యార్డ్ అభివృద్ధి పనులకొరకు నిధులు కేటాయించమనీ జిల్లా రీజనల్ జాయింట్ డైరెక్టర్ కే శ్రీనివాసరావు ని కలిసిన గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ గూడవల్లి నరసింహారావు మరియు డైరెక్టర్స్ ముఖ్య నాయకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన చిత్రం
–గన్నవరం,అక్టోబరు 21 (వార్తాప్రభ) :

## జూబ్లీహిల్స్ బి.జె.పి.అభ్యర్థి నామినేషన్ కార్యక్రమంలో మియాపూర్ బిజెపి నాయకులు



**మియా పూర్, అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జూబ్లీహిల్స్.బిజెపి జూబ్లీహిల్స్ అసెంబ్లీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి నామినేషన్ ఆఖరి రోజు అయిన మంగళ వారం నుండి నగరం లోని వివిధ ప్రాంతాల అభిమానం తో వచ్చిన బిజెపి పార్టీ నేతలు శ్రేణుల కోలాహలం గా ఊరేగింపు గా నామినేషన్ రిటర్నింగ్ అధికారులకి దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్,గుండె గణేష్ ముదిరాజ్,పార్నంది నాగులు, జై శ్రీను,కొంచం శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో ఇటీవల అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఎడిగికొట్ల మాధురి, కట్టుల మార్కండయ్య గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి మంగళవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద యాభైవేల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు. అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... సిఎంఆర్ఆఫ్ నిరుపేదలకు అండగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంన్నారని కొనియాడారు. ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయిన ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయ్, రఘు గౌడ్, చోటు, యాదగిరి, సురేష్, విజయ్, రవి, మరియు లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు...



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21, (వార్తాప్రభ) :** బిఆర్ఎస్ ఎల్పీ, విప్ కెపి.వివేకానంద్ పుట్టినరోజును పురస్కరించుకొని మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే వాసంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యేలు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్ రావు, శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, హుజూర్ నగర్ ఇంచార్జి ఓ. నర్సింహా రెడ్డి హాజరై కెపి.వివేకానంద్ కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## డాక్టర్ రజ్వంత్ ను సత్కరించిన ఏ.వీ స్వామి.



**మల్కాజిగిరి :అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సర్వేంద్రియానాం నయనం ప్రధానం ప్రముఖకంటి వైద్య నిపుణులు డాక్టర్ రజ్వంత్ హనుమాన్ పేటలో గత 25 యేళ్ళుగా ఎంతో మంది పేదలకు, విద్యార్థులకు ఉచితంగా వైద్య సేవలు అందించడంఅభి నందనీయమని హనుమాన్ పేట వాసిప్రముఖ సంఘ సేవకులు, సంక్షేమ సంఘంసలహాదారు, ప్రయాణీకుల సంఘం అధ్యక్షులు ఏ.వీ. స్వామి డాక్టర్ ను కలిసిదీపావళి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

# అమ్మ ప్రేమ అమృతం, అనంతం!!

● పిల్లల భవిష్యత్తుకై కష్టించే నిస్వార్థి నాన్న ● తల్లిదండ్రుల వల్లనే సమాజంలో నిలబడినా ● అందుకే ప్రతి అమావాస్య రోజున అన్నదానం ● స్వహస్తాలతో వండుతాం... పేదలకు పెడతాం ● గొప్పగా జీవించడం కన్నా.. గొప్ప పనులు చేయడం మిన్న ● ప్రముఖ సామాజిక కార్యకర్త వేరుకొండ బిక్షపతి గౌడ్





**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 21 (వార్తాప్రభ ప్రతినిధి)**అమ్మ ప్రేమ అమృతం, అనంతం అలాగే పిల్లల భవిష్యత్తుకై కష్టించే నిస్వార్థి నాన్న అని ప్రముఖ సామాజిక కార్యకర్త వేరుకొండ బిక్షపతి గౌడ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం దీపావళి పర్వదినం సందర్భంగా గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ...... తల్లిదండ్రుల వల్లనే సమాజంలో నిలబడినా అని తెలిపారు. అందుకే ప్రతి అమావాస్య రోజున తల్లిదండ్రులు వేరుకొండ నరసయ్య యశోదమ్మ పేర్లపై గత 3 సంవత్సరాలుగా అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తన భార్యతో కలిసి స్వహస్తాలతో వండుతాం... పేదలకు పెడతాం అని అన్నారు. గొప్పగా జీవించడం కన్నా.. గొప్ప పనులు చేయడం మిన్న అని పదిమంది కడుపు నింపే ప్రయత్నం చేయాలి అని సూచించారు. అన్నం దొరకక పస్తులు ఉండేవారు సమాజంలో ఎంతో మంది ఉన్నారని, ప్రతి ఒక్కరూ బరువుగా కాకుండా బాధ్యతగా పేదల కడుపు నింపే ఆలోచన చేయాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ అన్నదానం కార్యక్రమంలో తన కుటుంబ సభ్యులు అల్లుడు గడ్డం రాహుల్ గౌడ్, కూతురు, మనమళ్లు తదితరులు పాల్గొన్నారు. ప్రతి నెల అన్నదానం నిర్వహిస్తున్న బిక్షపతి గౌడ్ కుటుంబ సభ్యులను నిండు నూరేళ్లు చల్లగా జీవించాలి అని నిరుపేదలు, రోగులు ఆశీర్వదించడం కొసమెరుపు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి!!

● అమరులైన పోలీసుల త్యాగాలు మనకు స్ఫూర్తి ● పోలీసు అంటేనే పట్టుదల, ఓర్పు, సహనం ● శాంతి భద్రతలు కాపాడే నిరంతర ప్రయత్నీకులు ● మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ● రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా





**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 21 (వార్తాప్రభ ప్రతినిధి)**పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ (సీపీ) అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఈ మేరకు మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రాంగణంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విధినిర్వహణలో ప్రాణాలను కోల్పోయిన అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ అమరవీరుల స్థూపం వద్ద వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీరు ఇరువురు మాట్లాడుతూ......అమరులైన పోలీసుల త్యాగాలు మనకు స్ఫూర్తి అని పోలీసులకు సూచించారు. పోలీసు అంటేనే పట్టుదల, ఓర్పు, సహనం అని అన్నారు. శాంతి భద్రతలు కాపాడే నిరంతర ప్రయత్నీకులు అని అన్నారు. ప్రజల రక్షణ, భద్రత, శాంతి స్థాపన కోసం అంకితభావంతో సేవలందించే వ్యవస్థ పోలీస్ శాఖ అని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ, దేశ అంతర్గత భద్రత, ప్రజల రక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ఏసీపీలు, సిఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ అవినీతిపై విచారణ జరిపించాలి

● రవాణా శాఖ సిబ్బంది ఆస్తులపై విచారణ చేపట్టాలి ● పాత్రదారులపైనే కాకుండా సూత్రధారుల పాత్రపై చర్యలు తీసుకోవాలి ● జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం: రవాణా శాఖలో జరుగుతున్న అవినీతిపై ఉన్నతస్థాయి కమిటీ వేసి విచారణ జరిపించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రవాణా శాఖలో బస్సులు,లారీలు,ఫిట్ నెస్ సర్టిఫికెట్,లైసెన్స్ లు కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ లు ఇలా ప్రతి పనికి అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారని,దీనికోసం ప్రత్యేక ప్రైవేటు వ్యవస్థను ఏర్పాటు చేసుకొని మరి ఇష్టారీతిన వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు.కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ అయిన తర్వాత డీలర్లు,ఏజెంట్లు వాసులు చేసి అధికారులకు డబ్బులు ముట్ట చెబుతారని,చెక్ పోస్ట్ ల వద్ద ఇసుక లారీలు,ట్రాక్టర్ లు కాసుల వర్షం కురిపిస్తున్నాయని,ఓవర్ లోడుతో వెళ్ళే వాహనాలకు రేట్ ఫిక్స్ చేసుకొని దందా కొనసాగిస్తున్నారని,నియోజకవర్గంలో నాయకులు చెప్పినట్టు ఇసుక లారీలకు,ట్రాక్టర్ లకు,స్కూల్ బస్సులకు రాయితీలు ఇస్తున్నారనేది బహిరంగ రహస్యమన్నారు.ప్రతి ఏటా స్కూల్ బస్సుల ఫిట్ నెస్ సర్టిఫికెట్ జారీ విషయంలో లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని,కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ అయిన తర్వాత డీలర్లు,ఏజెంట్లు డబ్బులు వాసులు చేసి అధికారులకు ముట్ట చెబుతారని,పిర్యాదులు వచ్చినప్పుడు అధికారులు తూతూ మంత్రంగా చెక్ పోస్ట్ లపై దాడులు చేసి చేతులు దులుపుకోవడం కాకుండా వీరి వెనుక ఉన్న సూత్రధారులపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు.రవాణా శాఖలోని అవినీతి తిమింగలాలు బయటకు రావాలంటే కిందిస్థాయి సిబ్బంది నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు వారి ఆస్తులపై,వారి బినామీల ఆస్తులపై విజిలెన్స్ అండ్ ఏన్ఫోర్స్మెంట్ అధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బన్నీ,వినయ్,మురళి,కిషన్ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి కార్పొరేట్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో అవనీతి మయం

● గత ఇరువై అయిదు సంవత్సరాలు గా ఒకే కాంట్రాక్టర్ కి టెండర్ దక్కుతున్న వైనం ● భారీగా ముడుపులు అందుకుంటున్న ఫారెస్ట్ అధికారులు ● సి అండ్ ఎండి దృష్టి సారించకపోతే ఇంకా ఎంత అవినీతి జరుగుతుందో అని కాంట్రాక్టర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ● తక్షణం చర్య తీసుకోవాలని కోరుతున్నారు● కాంట్రాక్టర్స్ నీ కూడా సింగరేణి మైన్ కర్ర సప్లై టెండర్ లో పాల్గొనే అవకాశం కల్పించాలి




**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, నియోజకవర్గం సింగరేణి కార్పొరేట్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అంత అవినీతిమయం అవుతుందని టెండర్ వేద్దాం అనుకున్న కాంట్రాక్టర్స్ వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొత్తగూడెం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో అవినీతిమయంలో కూరుకుపోయిందని సింగరేణి లో మైన్ కర్ర సప్లై సంబంధించి టెండర్ కు పిలుస్తారు కానీ అసలు కదా ఇక్కడే మొదలైంది ఓకె ఒక కాంట్రాక్టర్ కి గత ఇరువై అయిదు సంవత్సరాల నుండి టెండర్ కాంట్రాక్ట్ దక్కుతుంది అది ఎలా సాధ్యపడుతుంది అంటే టెండర్ కమిటీలో ఉన్న ఫారెస్ట్ అధికారులు సదర కాంట్రాక్టర్ తో కుమ్మక్కై ఎక్స్పిరియన్స్ ఉండాలి అన్న నెపంతో వేరే కాంట్రాక్టర్స్ నీ టెండర్లో పాల్గొనకుండా చేసి ఓకె కాంట్రాక్టర్ కి టెండర్ సప్లై కాంట్రాక్ట్ ను ఇస్తున్నారు సదరు కాంట్రాక్ట్ నుండి భారీగా ముడుపులు అందుతున్నాయని అనుమానాలు ఉన్నాయి వేరే కాంట్రాక్టర్స్ నీ టెండర్ వేయకుండా చేసి సదరు కాంట్రాక్ట్ ఇచ్చే డబ్బులకు కక్కుర్తి పడి వేరే కాంట్రాక్టర్స్ నీ ఆ దరి చేరకుండా అవినీతికి ఆజ్యం పోస్తున్నారు దీనికి ప్రాజెక్ట్ మరియు ప్లానింగ్ డిపార్ట్మెంట్ వారి హస్తం ఉన్నట్టు తెలుస్తుంది కేవలం ఎక్స్పిరియన్స్ పేరుతో వేరే కాంట్రాక్టర్స్ ను టెండర్ వేయకుండా చేస్తున్న వారిపై సి అండ్ ఎండి దృష్టి సారించి కాంట్రాక్టర్స్ నీ టెండర్ లో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కాంట్రాక్టర్స్ కోరుతున్నారు

వార్తా ప్రభ

# హైదరాబాద్

## ప్రజా సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తా.

**శాసనసభ్యులు అరికపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 21 (వార్తాప్రభ):**హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మురళీధర్ సొసైటీ కాలనీ లో గల పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాదయాత్ర విర్వహించారు.ఈ సందర్భంగా మురళీధర్ సొసైటీ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో నిత్యం డ్రైనేజి పొంగి పొర్లుతుంది అని,ఔట్ లెట్ సరిగ్గా లేక రోడ్ల పై ప్రవహిస్తుంది అని,డ్రైనేజి సమస్య తీవ్రమైనది అని,ఔట్ లెట్ సమస్య ను పరిష్కరించి, డ్రైనేజి సమస్యను వెంటనే పరిష్కరించాలని,సీసీ రోడ్లు వేయాలని,మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని చైర్మన్ గాంధీ దృష్టికి తీసుకు రావడం జరిగినది.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మురళీధర్ సొసైటీ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో పాదయాత్ర చేయడం జరిగినదని అన్నారు.అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మురళీధర్ సొసైటీ కాలనీ వాసులు జీఎస్ మూర్తి,శంకర్,దయాకర్ రెడ్డి, వరలక్ష్మి,శ్రీనివాస్ రెడ్డి,ప్రసాద్,సుధాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సంక్షేమ నిధికి 8 లక్షల విరాళం

**ఎలైట్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ట్రోఫీ విజేతగా పోలీస్ క్రికెట్ టీమ్**





**హైదరాబాద్, అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)::** ఛామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలైట్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ట్రోఫీ ని పోలీస్ క్రికెట్ టీం గెలుపొందింది. అక్టోబర్ 9 , 10 తేదీల్లో ఉప్పల్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం లో జరిగిన ఈ టోర్నమెంట్ ఫైనల్ లో టాలి వుడ్ టీం పై పోలీస్ క్రికెట్ టీం విజేతగా నిలిచింది. విన్నర్ టీమ్ కు లభించిన ఐదు లక్షలు, రన్నర్ టీమ్ కు లభించిన 3 లక్షల రూపాయల నగదు బహుమతిని పోలీసు అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకొని పోలీసు సంక్షేమ నిధికి అందచేస్తూ ఈ చెక్కును రాష్ట్ర ప్రభుత్వ హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీవీ ఆనంద్ కు నేడు సచివాలయంలో నిర్వాహకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ క్రికెట్ టీమ్ సభ్యులతో పాటు, బీసీసీఐ, ప్రణవ గ్రూప్ ప్రతినిధులు పాల్గొనున్నారు.

## మాజీ ఎమ్మెల్యే కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని మంగళవారం తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలు,పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపి అందరి జీవితాలలో కొత్త వెలుగు నింపుకొని ముందుకు సాగాలని మనసారా కోరుకుంటున్నాను అని తెలిపారు.

# ఎడిటోరియల్

## ఢిల్లీ తల్లడిల్లీ : పీక్స్ కి చేరింది

దేశ రాజధాని ఢిల్లీ కాలుష్యం కోరాలలో చిక్కుకుంది. ప్రమాదకరమైన పరిస్థితులతో తల్లఢిల్లుతోంది. వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరింది. దాంతో పట్ట పగలు చిమ్మ చీకట్లు కమ్ముకున్నాయి. ఇళ్ళలో నుంచి ఎవరూ బయటకు రావద్దు అని అధికారులు సూచిస్తున్నారు బయటకు వచ్చే వాహనాలు పగలే లైట్లు వేసుకుని మరీ ముందుకు సాగాల్సి వస్తోంది. ఇక ఇంట్లో ఉన్నా కూడా వాయు కాలుష్యం ప్రజల ప్రాణాలను తోడేస్తోంది. కళ్ళు మంటతో పాటు, గొంతులో దగ్గు, ఒంటికి దద్దుర్లు ఇలా చాలానే బాధలు ప్రజలు పడుతున్నారు. ఢిల్లీ ఇపుడు రెడ్ జోన్ లోకి వెళ్ళిపోయింది. దీపావళి వేళ పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చడంతో ఢిల్లీ గాలి అంతా కాలుష్యం అయిపోయింది చాలా పూర్ గా గాలి నాణ్యత ఉందని అధికారులు చెబుతున్నారు. కేంద్ర కాలుష్య మండలి వేసిన అంచనానే తీసుకుంటే సోమవారం రాత్రి పది గంటలకే ఢిల్లీలో సగటు గాలి నాణ్యతా సూచీ ఏకంగా 344 కి ఎగబాకింది. ఢిల్లీలోని మరో నాలుగు ప్రాంతాలు చూస్తే ఏకంగా 400 పైగానే దాటాయి. ఇక ద్వారకలో 417, ఆనంద్ విహార్ లో 403, ఉంటే అశోక్ విహార్ లో 404, వజీర్ పూర్ లో 423 ఉంది. ఇవన్నీ అత్యంత తీవ్రమైన కాలుష్యాన్ని సూచిస్తున్నాయని కేంద్ర కాలుష్య మండలి పేర్కొంది. ఢిల్లీలో మొత్తం 38 ప్రాంతాలు ఉంటే అందులో 36 ప్రాంతాలు పూర్తిగా రెడ్ జోన్ లోకి వెళ్ళిపోవడం చూస్తే హస్తిన ఎంత ముప్పుని ఎదుర్కొంటోంది అన్నది చూడాల్సిందే. దేశ రాజధానిలో వాయు కాలుష్యం అధికంగా ఉందని భావించి సుప్రీం కోర్టు గ్రీన్ కాకర్స్ మాత్రమే కాల్చాలని ఆదేశించింది. అంతే కాదు రాత్రి ఎనిమిది నుంచి పది గంటల వ్యవధి మధ్యలోనే కాల్చాలని సూచించింది. అయ్యుఇతే ఢిల్లీలో సాయంత్రం నుంచి మొదలైన బాణా సంచా కాల్పులు కాస్తా అర్ధ రాత్రి దాటినా ఆగలేదు. దాంతో సోమవారం రాత్రికే ప్రమాదకర సూచీలను వాయు కాలుష్యం దాటేసింది. దీంతో మంగళవారం తెల్లారుతూనే గాలి కాలుష్యం సూచీలు ఇంకా ఎత్తుకు ఎగబాకాయి. దీంతో జనాలు బెంబేలెత్తిపోతున్నారు. అవసరం అయితేనే బయటకు జనాలు రావాలని అలా వచ్చే వారు కూడా మాస్క్ ధరించాలని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి స్పష్టం చేసింది. ఒక వైపు చలి పెరిగింది. దాని వల్ల ఢిల్లీలో ప్రతీ ఏటా వాయు కాలుష్యం అధికం అవుతుంది. అలాగే యూపీ హర్యానా పంజాబ్ వంటి చోట్ల నుంచి వ్యర్థాల కాల్చడంతో కూడా పెద్ద ఎత్తున కాలుష్యం చేరి గాలిలో కలిసిపోతుంది. ఇలా ప్రతీ ఏటా ఉన్నదే. అలాగే దీపావళి కూడా ఈ కాలుష్యాన్ని పెంచుతోంది. దీంతో అధికారులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా ప్రజలు ఉత్సాహం దీపావళి పండుగ చేసుకోవాలన్న కోరిక అన్నీ కలసి కాలుష్యాన్ని ఒక్కసారిగా పెంచేశాయి. దాంతో ఢిల్లీ ఇపుడు నానా బాధ పడుతోంది. ఊపిరి పీల్చుకోవడానికి పెద్ద వారు వృద్ధులు బాధలు పడుతున్నారు. గత ఏడాదితో పోలిస్తే మరో ఇరవై శాతం గాలి నాణ్యత దిగజారింది, కాలుష్యం పెరిగింది అని లెక్కలు చెబుతున్నాయి. ప్రజలలో చైతన్యమే వాయు కాలుష్యం నివారణకు మార్గమని అంటున్నారు.

## రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్అండర్ - 19 కుస్తీ పోటీలు ప్రారంభం

### ఉమ్మడి 13 జిల్లాల నుంచి 350 మంది క్రీడాకారులు, అఫీషియల్స్ రాక





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ పాఠశాలల క్రీడా సమాఖ్య (ఏపీఎస్‌జీఎఫ్) అండర్ – 19 అంతర్ జిల్లాల కుస్తీ పోటీలు స్థానిక అశోక ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రెజ్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జీ భూషణం, నున్న జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సూరపనేని రవి ప్రసాద్, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ జీ కుమార్, టోర్నమెంట్ పరిశీలకుడు సీహెచ్ రమేష్ జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలకు ఉమ్మడి 13 జిల్లాల నుంచి 350 మంది క్రీడాకారులు, కోచ్‌లు, మేనేజర్లు హాజరయ్యారు. అండర్ – 19 బాలుర, బాలికల ఫ్రీ స్టైల్, బాలుర గ్రీకో రోమన్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రెజ్లింగ్ సంఘం అధ్యక్షుడు భూషణం మాట్లాడుతూ, పాఠశాల విద్యలో క్రీడలు ఒక భాగమని, ప్రతి ఒక్కరూ ఏదోక క్రీడాంశంలో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. ఆటలు ఆడటం వల్ల శారీరక ధృఢత్వంతోపాటు విద్యార్థులు ఆరోగ్యకరంగా ఉంటారని, ఫలితంగా అటు చదువులోనూ, ఇటు ఆటల్లోనూ చక్కగా రాణించే అవకాశం ఉందన్నారు. నున్న హైస్కూల్ ఆధ్వర్యంలో మూడేళ్లగా అత్యుత్తమ సౌకర్యాలతో జాతీయస్థాయి ప్రమాణాలతో ఇండోర్‌లో పోటీలు నిర్వహించడం ముదావహమన్నారు. ఇది ఖర్చుతో కూడుకున్నదైనప్పటికీ, జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలతో పోటీలు నిర్వహించడంపై నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ కమిటీ ఇన్‌చార్జి పీ ఆనంద్, శాప్ కోచ్‌లు కె మనోహర్, ఎస్ కనకదుర్గ, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి టీ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై అమ్మవారి గాజులు అలంకరణ వేడుకలకు రంగం సిద్ధం







**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన నిర్వహించనున్న గాజుల అలంకరణ మహోత్సవానికి ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో, దేవస్థానం ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ మరియు కార్యనిర్వహణాధికారి (ఈ.వో) వి.కె. శీనాయక్ మంగళవారం మహామండపం ఆరవ అంతస్తులో కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. గాజుల అలంకరణ కోసం భక్తులు పెద్ద సంఖ్యలో గాజులను విరాళంగా సమర్పించారు. విధివిధానాల ప్రకారం, అలంకరణ పనుల ప్రారంభానికి ముందు వైదిక కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఛైర్మన్, ఈ.వో.లతో పాటు పలువురు దేవస్థానం పాలకమండలి సభ్యులు మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ అలంకరణలో అమ్మవారికి వివిధ రకాల రంగురంగుల గాజులను అలంకరించి, భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించనున్నారు. ప్రతి సంవత్సరము ఈ గాజుల అలంకరణ కార్యక్రమం చేపట్టడం ఆనవాయితీగా వస్తోంది. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించే దిశగా నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా ఛైర్మన్, ఈ.వో. తెలిపారు. **వైభవంగా జరగనున్న గాజుల అలంకరణ** అక్టోబర్ 23, గురువారముభక్తులు ఈ ప్రత్యేక అలంకరణ దర్శనాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ అధికారులు కోరారు.

## నగర పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం

### దివంగత వ్యాస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు







**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినంను పురస్కరించుకొని మంగళగిరి 6వ ఎ.పి.ఎస్.పి. బెటాలియన్ గ్రౌండ్ నందు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినంను ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఇతర ఉన్నతాదికారులతో కలిసి పాల్గొని విధి నిర్వహణలో ప్రాణాలను కోల్పోయిన పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు డి.సి.పి.లు శ్రీమతి కె.జి.వి.సరిత , ఎస్.వి.డి.ప్రసాద్ , ఇతర పోలీసు అధికారులతో కలిసి విజయవాడ ఇందిరాగాంధి మునిసిపల్ స్టేడియం ఎదురుగా ఉన్న దివంగత వ్యాస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ నేపథ్యంలో పోలీసు కమిషనర్ మాట్లాడుతూ........ విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేమని, సీనియర్ పోలీస్ కమిషనర్ గా విధులు నిర్వహించి అమరులైన కె.ఎస్. వ్యాస్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవడం జరుగుతుందని, మావోయిస్టులను అణచివేయటంలో వ్యాస్ కీలకపాత్ర పోషించారని తెలియజేశారు. మన కళ్ల ముందు నిత్యం ఏ కష్టం కలిగినా ముందుగా గుర్తొచ్చేది పోలీసు, నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు, వీరోచిత సాహస చర్యలను చేస్తుంటారు, వీరందరూ తమ కుటుంబాన్ని, వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశంలోని కోట్లాది మంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో వారి జీవితాలను అంకితం చేసి అమరులైన ప్రతి ఒక్కరికీ ఈ రోజున నివాళులర్పించడం జరిగిందని, పోలీసు విధి నిర్వహణలో అమరులైన ప్రతి ఒక్కరినీ స్మరించుకోవడం ఒక భాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, డి.సి.పి.లు లు శ్రీమతి కె.జి.వి.సరిత , ఎస్.వి.డి.ప్రసాద్ మరియు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గున్నారు.

## జాతీయ ఉత్సవాల్లో కార్టూనిస్టులకు ప్రాధాన్యతనివ్వడం సంతోషాన్ని కలిగిస్తోంది

### ఆంధ్రప్రదేశ్ కార్టూనిస్టుల సంఘం అధ్యక్షుడు బాచి



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బెజవాడలో ముప్పయ్యేళ్లుగా ఎన్నో మహాసభలు జరిగాయి కానీ గతంలో ఎప్పుడూ లేని విధంగా జాతీయ ఉత్సవాల్లో కార్టూనిస్టుల్ని గుర్తించి, వారికి ప్రాధాన్యతనివ్వడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆంధ్రప్రదేశ్ కార్టూనిస్టుల సంఘం (ఆకాసం) రాష్ట్ర అధ్యక్షుడు బాచి అన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మహా సంకల్పంతో ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ సహకారంతో మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ నిర్వహణలో నవంబరు 22, 23 తేదీలలో కృష్ణాతీరాన విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరుగనున్న 'జాతీయ సాంస్కృతిక ఉత్సవాల' కరపత్రాన్ని మంగళవారం ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ సన్నిధిలో ఆవిష్కరించారు. అనంతరం బాచి మాట్లాడుతూ– ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ గొప్ప సంకల్పంతో, మల్లెతీగ నిర్వహణలో కవులు, కార్టూనిస్టులు, కళాకారులు, కార్టూనిస్టులు ఒక గొడుగు కిందికి రావడం చారిత్రాత్మక సన్నివేశమని అన్నారు. కలయికలు కరువైపోతున్న నేటి తరుణంలో నాలుగు రంగాలకు చెందిన సామాజిక సేవామూర్తులు ఒక్కచోట కలవడం, ఆత్మీయ కరచాలనం చేయడం అరుదైన అద్భుత సంగమం అని అన్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా కార్టూన్లపోటీ నిర్వహించడం, బహుమతులివ్వడం, ఆ కార్టూన్లన్నీ కలిపి ఒక ప్రత్యేక సంచికగా తేవడం తెలుగు కార్టూనిస్టులందరికీ ఎంతో ఆనందం కలిగిస్తుందన్నారు. జాతీయ సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కలిమిశ్రీ మాట్లాడుతూ– కార్టూనిస్టులు, కవులు, కళాకారులు ఈ నెల 25వ తేదీలోగా 83329 03156 నెంబరులో ప్రతినిధులుగా పేర్లు నమోదు చేసుకుని ఉత్సవాలకు హాజరుకావచ్చని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కార్టూనిస్టులు ఏవిఎమ్, శ్రీమతి పద్మ, మురళీధర్, ఉత్సవాల నిర్వహణ కమిటీ బాధ్యులు యేమినేని వెంకట రమణ, చొప్పా రాఘవేంద్రశేఖర్ పాల్గొన్నారు.

## పురమిత్ర యాప్ ద్వారా మీ సమస్యను వెంటనే పరిష్కరించుకోవచ్చు

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి )**రాష్ట్ర ప్రభుత్వం పురమిత్ర యాప్ ని అందుబాటులోకి తెచ్చిందని, నగర ప్రజలు ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా ప్లే స్టోర్ లో డౌన్లోడ్ చేసుకొని, నగరపాలక సంబంధిత సమస్యలను త్వరగా పరిష్కరించుకోవచ్చని, పురమిత్ర యాప్ ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పురమిత్ర యాప్ ద్వారా ప్రజలు మున్సిపల్ సేవలు, ఫిర్యాదులు, పన్ను చెల్లింపులు, జనన, మరణ, వివాహ ధృవీకరణ పత్రాలు వంటి దాదాపు 122 పురపాలక సేవలు పొందవచ్చన్నారు. సమస్యలను ఫిర్యాదుతో పాటు ఫోటోలను కూడా అప్ లోడ్ చేయవచ్చని తెలిపారు. వీది దీపాలు, చెత్త పేరుకుపోవడం, రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అంశాలపై ఫిర్యాదులు, సేవల కోసం దరఖాస్తు, వాటి పరిష్కార స్తితిని తెలుసుకోవానికి ట్రాకింగ్ కూడా ఉంటుందన్నారు. ఫిర్యాదులు, సేవల పరిష్కారానికి నిర్దేశిత గడువు ఉంటుందన్నారు. ఆస్తి పన్ను నీటి చార్జీలు, డి%ఇః%ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, డ్రైనేజి చార్జీలు, ఆస్తి పన్ను మ్యూటేషన్ ఫీజు, షాప్ లీజులు, అగ్రిమెంట్ ఫీజులు, అడ్వర్టైజ్మెంట్ ట్యాక్స్ లను యాప్ ద్వారా ఇంటి వద్ద నుండే చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. వచ్చే వారం నుండి వార్డ్ సచివాలయాల వారిగా ప్రజలకు యాప్ డౌన్లోడ్, వినియోగంపై అవగాహన కల్పిస్తామని తెలిపారు.



## .శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానములో చండీ హెూమం







**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతినెల అమావాస్యకి శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానములో చండీ హెూమం నిర్వహించబడుతుందని ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, చింతలపాటి నాగ వెంకట పవన్ కుమార్ శర్మలు తెలిపారు, మంగళవారం భీమన వారి పేట మిల్క్ ప్రాజెక్టు ఎదురుగా వేయించేసి శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో చండీ హెూమం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ్వీజ బహుళ అమావాస్య సందర్భంగా స్వామివారికి ఏకాదశ రుద్రాలతో అభిషేకం, మండపారాధన. గణపతి పూజ, కలశ స్థాపన, చండీ పర దేవతకు చండీ హెూమం పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు, ప్రతినెల భక్తులచే,కార్యక్రమాన్ని నిర్వహించబడుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు, ఈ కార్యక్రమం ఆలయ కమిటీ వారి పర్యవేక్షణలో నిర్వహించబడుతుందని అన్నారు, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అన్న ప్రసాద వితరణ అందజేశామని ఈ సందర్భంగా తెలియజేశారు,

## రమ్యకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు





**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 21: (వార్తా ప్రభ ప్రతినిధి)** ఇండేన్ గ్యాస్ ఏర్పడి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం విద్యాధరపురం లోని రమ్యకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్ అధినేత మల్లాది రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో రమ్యకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్ ప్రాంగణంలో ఇండియన్ గ్యాస్ కస్టమర్లకు, మహిళలకు, సిబ్బందికి ఉచిత క్యాన్సర్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరుకి చెందిన ఒమేగా హాస్పిటల్స్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ ఎం. జి. నాగ కిషోర్ ఆధ్వర్యంలో ఆయన సిబ్బంది 64 మంది మహిళలకు క్యాన్సర్ సంబంధిత వైద్య పరీక్ష అయిన మమోగ్రామ్ స్క్రీనింగ్, పాప్ స్మియర్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ దేశంలోనే మహిళలకు వంట గ్యాస్ సర్వీస్ అందించడంలో ముందున్న ఏకైక సంస్థ ఇండేన్ గ్యాస్ అని ప్రశంసించారు. మహిళల ఆరోగ్య విషయమై క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ఇండెన్ గ్యాస్ విజయవాడ జోన్ సీనియర్ మేనేజర్ హరి ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. అలాగే ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం ద్వారా మహిళల్లో అవగాహన పెరుగుతుందని చెప్పారు. విజయవాడ జోన్ ఇండేన్ గ్యాస్ సేల్స్ ఆఫీసర్ వి. జస్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అందరూ క్యాన్సర్ పరీక్షలను చేయించుకోవడం మంచిదని అన్నారు. అలాగే కొన్ని రకాల క్యాన్సర్లకు వ్యాక్సిన్లు అందుబాటులోకి వచ్చినందున వాటిని తీసుకోవాలని సూచించారు. రమ్యకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్ అధినేత మల్లాది రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత క్యాన్సర్ పరీక్షలను నిర్వహించామని చెప్పారు. అదృష్టవశాత్తు పరీక్షలు చేయించుకున్న వారిలో ఎవరికీ ఆరోగ్య సమస్యలు లేవని అన్నారు. ఒమేగా హాస్పిటల్స్ కార్పొరేట్ మేనేజర్ కే. బాపురెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన పెరగాలని అన్నారు. బ్రెస్ట్ ,సర్వైకల్ క్యాన్సర్స్ జన్యుపరంగా వచ్చే అవకాశం ఉందని, అటువంటి మహిళలు ప్రతి ఏటా క్యాన్సర్ సంబంధిత పరీక్షలను చేయించుకోవడం మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ దుర్గా మల్లేశ్వర రావు, ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు కోనా శరత్, కె. లోకేష్ రెడ్డి, సతీష్ రెడ్డి, త్రిమూర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మ వారిని దర్శించు కున్న కలెక్టర్



**.పెనుగంచిప్రోలు, అక్టోబర్ 21( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మ వారినీ మంగళవారం ఎన్.టీ.ఆర్. జిల్లా కలెక్టర్ జి. లక్ష్మి శ దర్శించు కున్నారు. ముందుగా ఆలయ కార్యనిర్వాహణాధికారి, డిప్యూటీ కమిషనర్ కిశోర్ కుమార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేదపండితులు, ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి శేష వస్త్రాలు అమ్మ వారి తీర్థప్రసాదాలు అందజేశారు. కలెక్టర్ వెంట నందిగామ ఆర్ డి ఓ బాలకృష్ణ వున్నారు..

# అమరవీరులను స్మరించుకోవడం మన కర్తవ్యం- మంత్రి కొల్లు రవీంద్ర.

**మచిలీపట్నం అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు చూపిస్తున్న ధైర్య సాహసాలు అపూర్వమని, జీవితాలను త్యాగం చేసిన అమరవీరులను స్మరించుకోవడం మన కర్తవ్యం అని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.మంగళవారం ఉదయం నగరంలోని పోలీస్ కవాతు మైదానంలో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ వీ. విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాల్గొన్నారు. వారు పోలీస్ అమరవీరుల త్యాగాన్ని స్మరిస్తూ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, 1959 అక్టోబర్ 21 న భారత సరిహద్దు భూభాగంలో 20 మంది పోలీసులు వీరోచితంగా పోరాడారన్నారు. వారిలో 10 మంది పోలీసులు అసువులు బాసారన్నారు. . వారి త్యాగనిరతిని స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 వ తేదీన పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ముష్కరుల బారి నుండి నిరంతరం ప్రజలను రక్షిస్తూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి పోలీస్ అమరవీరులకు అంజలి ఘటిస్తూ ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలను కాపాడుతూ సమాజ పరిరక్షణ కోసం 2024-25 సంవత్సరంలో 151 మంది పోలీసులు దేశవ్యాప్తంగా అసువులు బాయటం జరిగిందని, వారిలో మన రాష్ట్రం నుంచి 5 మంది పోలీసులు ఉన్నారన్నారు.వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. సరిహద్దుల్లో సైనికులు చేసే పోరాటం కన్నా అంతర్గతంగా వైషమ్యాలను తొలగిస్తూ, ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారంటే అందుకు మూల కారణం పోలీసులని కచ్చితంగా చెప్పవచ్చన్నారు.పోలీస్ వెల్ఫేర్ ఫండ్ నిమిత్తం లక్ష రూపాయల విరాళం ప్రకటిస్తూ అందుకు సంబంధించిన చెక్కును రాష్ట్ర మంత్రి జిల్లా ఎస్పీకి అందించారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ దేశ ప్రగతికి, రాష్ట్ర అభివృద్ధికి ప్రాణాలను అర్పించిన ప్రతి పోలీస్ మహనీయునికి కూడా శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు.ఏ దేశం అభివృద్ధి చెందాలన్నా కూడా కనిపించని, అర్థం కాని అంశం శాంతిభద్రతలన్నారు. ఏ ఒక్క కంపెనీ పెట్టుబడి పెట్టాలన్న ఏ ఒక్క కార్యక్రమం సజావుగా జరగాలన్న ఆ దేశంలో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో దానిమేరకు నిర్ధారణ అవుతుందన్నారు. దేశం గాని, రాష్ట్రంగానీ అభివృద్ధి చెందిందంటే దాని వెనక కనిపించని హస్తం పోలీసు వ్యవస్థ అని గట్టిగా నమ్ముతున్నానన్నారు. ఏ దేశంలో పోలీసు



వ్యవస్థ పకడ్బందీగా లేదో అక్కడ అన్ని రకాల సమస్యలు ఉండటమే కాకుండా అభివృద్ధి సానుకూలంగా లేకపోవడం మనం చూస్తూ ఉన్నామన్నారు. ఈ నేపథ్యంలో పోలీసు శాఖ పాత్ర చాలా గొప్పదని రాష్ట్రంలో దేశంలో అంతర్గత భద్రతకు ముప్పుగా ఉన్న వామపక్ష ఉగ్రవాదులను అణిచివేయడంలో పోలీసులు చాలా కీలకమన్నారు. గత ఒకటిన్నర సంవత్సరంగా దేశంలో గాని, రాష్ట్ర రాష్ట్రంలో గాని ఉగ్రవాదం తగ్గుముఖం పట్టిందన్నారు. చాలామంది ఉగ్రవాదులు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిపోవడం జరుగుతుందన్నారు. దీని వెనుక పోలీస్ శాఖ త్యాగం పెద్ద స్థాయిలో ఉంటుందన్నారు. జిల్లా ఎస్పీ వీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ పోలీసు అమరవీరుల దినోత్సవం ఎంతో గంభీరంతో గౌరవంతో నిర్వహిస్తున్నామన్నారు. ఇది కేవలం ఒక కార్యక్రమం కాదని పోలీసు కుటుంబాల ఆత్మ గౌరవానికి, ధైర్యానికి, త్యాగానికి చిహ్నం అన్నారు. భారత చైనా సరిహద్దులో లడక్ వద్ద 20 మంది పోలీసు జవాన్లు చైనా దాడికి ఎదురుగా నిలబడ్డారని, అందులో 10మంది పోలీసులు దేశ రక్షణలో ప్రాణాలు అర్పించారన్నారు. వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఇది కేవలం చరిత్ర కాదని ప్రేరణనీ, దేశ ప్రజల క్షేమం కోసం తమ జీవితాలను త్యాగం చేసి అమరులైనారన్నారు.మన రాష్ట్రంలో కూడా అనేకమంది పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలర్పించారన్నారు. ఉగ్రవాదులు, దొంగలు, నక్సల్స్, ప్రమాదాలు నుండి ప్రజలను రక్షించే



క్రమంలో చాలామంది పోలీసులు తమ జీవితాలను త్యాగం చేశారన్నారు. ప్రజలకు న్యాయము, విశ్వాసం కల్పించడం పోలీసుల ధర్మమన్నారు. పోలీసులంటే భయం కాదని విశ్వాసం అని నొక్కి చెప్పారు. ప్రజల కోసం జీవించే వ్యక్తి అని ప్రశంసించారు. మనలో ప్రతి ఒక్కరూ నిజాయితీ, క్రమశిక్షణ, మానవతా విలువలు పాటిస్తే అవే అమరవీరులకు నిజమైన నివాళి అని చెప్పారు.ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ పోలీసు వ్యవస్థ త్యాగాలకు మారు రూపమని, ఏదైనా సమస్య వస్తే కానిస్టేబుల్ నుండి పోలీసు సూపరింటెండెంట్ వరకు రోడ్డెక్కి నేరస్తులను ఎదిరించి ప్రాణాలను ఫణంగా పెట్టి నిరోధించేవారన్నారు.సామాన్యులకు అన్యాయం జరిగితే పోలీస్ స్టేషన్ వెళదామని ధైర్యంగా చెబుతున్నారంటే వారికి పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం ఉందన్న విషయం గమనించాలన్నారు. పోలీసులు ఎప్పుడు కూడా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలన్నారు. ఎవరికైనా అన్యాయం జరిగితే దాని అంతు తేల్చాలన్నారు.ఉగ్రవాదులతో పోరాటంలో ప్రాణ త్యాగం చేసి పోలీసులు అమరులయ్యారన్నారు. వారందరినీ స్మరించుకో వడం మన కర్తవ్యం అన్నారు.అనంతరం మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్ పి జిల్లా పోలీసు అధికారులతో కలిసి అమరవీరుల సంస్మరణ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వివి నాయుడు సత్యనారాయణ డిఎస్పి రాజా మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే నాని, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ జెడ్పిటిసి లంకే నారాయణ ప్రసాద్, పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది వారి కుటుంబాలు పాల్గొన్నారు.

## నకిలీ మద్యం కేసులో నిరాధార ఆరోపణలు తగవు - ముప్పిడి నాగేశ్వర రెడ్డి




**రెడ్డిగూడెం అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నకిలీ మద్యం కేసులో అరెస్టైన అద్దేపల్లి జనార్ధన్ రావు ఇచ్చిన స్టేట్మెంట్లో జోగి రమేష్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ, సరఫరా జరిగిందని వెల్లడించారని,ఇప్పుడీ ఘటనను వక్రీకరించి శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ , పోసాని కోటేశ్వరరావు వంటి నేతలపై ఆరోపణలు చేయడం తగదనిరెడ్డిగూడెం మండల టిడిపి నాయకులు ముప్పిడి నాగేశ్వర రెడ్డి, రాయుడు వెంకటేశ్వరరావు, మాదల సాంబయ్య స్పష్టం చేశారు.ప్రజల కోసం నిబద్ధతతో పనిచేస్తున్న నేతలపై తప్పుడు ప్రచారం చేయడం బాధాకరం.నకిలీ మద్యం కుట్ర వెనుక నిజమైన నిందితులను బహిర్గతం చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు."ప్రజలు నిజాన్ని తెలుసుకొని తప్పుడు ప్రచారాలకు లోనవ్వకూడదని ఆయన పిలుపునిచ్చారు.

## వర్షం కిలకిల రైతులు విలవిల

**కాకివాయిలో 100 ఎకరాలు నీట మునిగిన పంటలు**

**అన్నదాతను ఆదుకోండి అంటూ రైతులు ఆవేదన**





**చేజర్ల అక్టోబర్ 21 (వార్తాప్రభ)** నెల్లూరు జిల్లా చేజర్ల మండలంలోని కాకివాయ గ్రామంలో గడిచిన ఐదు రోజుల నుండి వర్షం కురుస్తున్నందువలన ఆ గ్రామంలో సుమారు 100 ఎకరాలు వరి పంట నీట మునిగింది.వరి పంట నీటమునగడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.చేతికి వచ్చిన పంట ఇంటికి చేరే సమయానికి కురుస్తున్న వర్షాలు ఇంకా అధికమవు తుండడంతో పంట మొత్తం నేలపాలైయింది.తిరిగి వరి నీటిలో పంట మొలకెత్తుతుంది అన్నారు.తమ పంట మొత్తం నేలపాలయ్యిందని మమ్మలను ఆదుకోవాలంటూ తమ బాధను ఆవేదనను ప్రభుత్వానికి తెలిసేలా కన్నీరు మున్నీరుగా రైతులు విలపిస్తున్నారు.ఉన్నతాధికారులు తక్షణమే నీట మునిగిన మా పంటలను పరిశీలించి పంట నష్టం కింద ప్రభుత్వ ఆర్థిక భరోసా అందేలా చర్యలు తీసుకోవాలని అలాగే ప్రభుత్వం దృష్టికి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిసేలా ఉన్నత అధికారులు తక్షణమే స్పందించాలని కాకివాయ గ్రామ రైతులు విన్నవిస్తున్నారు.

## యర్రంరెడ్డి పల్లె సర్పంచ్ నాదేండ్ల రంగయ్య ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న దారపనేని



**కనిగిరి అక్టోబర్ 21 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి మాజీ ఎఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సమీప బంధువు యర్రంరెడ్డి పల్లె సర్పంచ్ నాదేండ్ల రంగయ్య ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో దారపనేని చంద్రశేఖర్ పాల్గొని రంగయ్య కు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రంగయ్య కుటుంబ సభ్యులు సోదరుడు బురగ వెంకట రామయ్య, ధర్మపత్ని శ్రీమతి నాగమ్మ, కుమారుడు దేవి ప్రసాద్, కుమార్తెలు యం లక్ష్మి దేవి,బి శ్రీ లక్ష్మీ, యం రాజేశ్వరి, కుమారులు నాదేండ్ల రమేష్,నాదేండ్ల రవికుమార్, మనవళ్లు, మనవరాళ్లు,యం మనోజ్,యం నిఖిల్, బి వెంకటేష్,బి ఉషశ్రీ,మందలాపు తిరుపతి నాయుడు,ముడియాల మురళి కృష్ణా రెడ్డి, మాగంటి సిద్ధయ్య, శివారెడ్డి, వేమూరి నవీన్,నాదేండ్ల రవితేజ,ఉండేలా సుబ్బారెడ్డి, పామూరు మాజీ సర్పంచ్ కావిటీ వెంకట సుబ్బయ్య,కౌలూరి ఖాజా రహంతుల్లా,యరశింగ్ రాయుడు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## సెల్ ఫోన్ వినియోగం తగ్గించుకోండి.

**కృష్ణాజిల్లా అందత్వ నివారణ అధికారి ప్రభుత్వ నేత్ర వైద్య నిపుణులు.. డాక్టర్ జి. భానుమూర్తి.**





**మచిలీపట్నం అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వయసుతో నిమిత్తం లేకుండా సెల్ ఫోన్ వినియోగం తగ్గించుకోవాలని లేకపోతే వాటి ప్రభావం కంటిపై పడుతుందని కృష్ణాజిల్లా అందత్వ నివారణ అధికారి, మచిలీపట్నం జిల్లా సర్వజన ఆస్పత్రి ప్రముఖ నేత్ర వైద్యులు జి. భానుమూర్తి అన్నారు. మచిలీపట్నం మోడరన్ ఐ కేర్ నిర్వాహకులు మహమ్మద్ నియాజ్ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ పాలెం ఉర్దూ షాది ఖానా లో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి డాక్టర్ భానుమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై ఉచిత సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ భానుమూర్తి మాట్లాడుతూ మారుతున్న సమాజంలో చంటి పిల్లలకు సెల్ ఫోన్ చూపించి ఫీడింగ్ ఇస్తున్నారని అది మంచి పద్ధతి కాదు అని అన్నారు. యువత ఎక్కువ సమయం సెల్ ఫోన్ ఉపయోగించడం వలన వయసు పెరిగిన తర్వాత దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందని అన్నారు. సెల్ ఫోను అత్యవసర సమయాల్లోనే ఉపయోగించాలని, చీకట్లో సెల్ ఫోన్ వినియోగం మరింత ప్రమాదకరమని అన్నారు.ప్రతి ఒక్కరు కంటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యంగా షుగర్ ఉన్న పౌరులు ప్రతి ఆరు నెలలకు చికిత్స పరీక్షలు పొందాలని అన్నారు. మెరుగైన కంటిచూపు కోసం పాలు, గుడ్లు, ఆకుకూరలు వంటి పోషక పదార్థాలు తీసుకోవాలని అన్నారు. మరో వైద్యులు సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ కాగిత రాకేష్ మాట్లాడుతూ న్యూరో కేసులు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. ముఖ్యంగా మెదడులోని కణి తలు, తలకు గాయాలు, మూర్ఛ, మెడనొప్పి, నడుము నొప్పి, కళ్ళు తిరగటం పార్కిన్సన్ సంబంధిచిన జబ్బులు ఉన్నప్పుడు ప్రాథమిక స్థాయి నుండే మందులు వాడి నివారణ చేసుకోవచ్చని అన్నారు. నరాల పనితీరు అంచనా వేయటానికి ఎలక్ట్రోమాయో గ్రాఫి పరీక్షలు అవసరం కావచ్చని అన్నారు. నరాల బలహీనత ఉన్నవారు విటమిన్లు ఖనిజాలు పుష్కలంగా ఉండే నారింజ జామ బెర్రీలు వంటి పండ్లు కూరగాయలు ధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని, మెగ్నీషియం అధికంగా ఉండే ఆహారాలు కూడా ఉంటాయని అన్నారు. నరాలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మరియు మెదడు పనితీరు మెరుగుపరచడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం తగినంత నిద్ర మరియు విశ్రాంతి తీసుకోవడం అవసరమని అన్నారు. మరో న్యూరో సర్జన్ డాక్టర్ పరస లక్ష్మీ భావన మాట్లాడుతూ సరైన పోషక పదార్థాలు తీసుకోకపోవడం వలన రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోవటం తగిన వ్యాయామం నడక లేకపోవడం వలన యువతలో ఎక్కువగా నరాలకు సంబంధించిన వ్యాధులు వస్తున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ నరాలు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని లేకపోతే పక్షవాతం వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ధూమపానం మద్యం కు దూరంగా ఉండాలని సూచించారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ ప్రతి వైద్యుడు తమ సమయంలో కొంత సమాజం పేదవారికి కేటాయించవలసిన అవసరం ఎంతైనా ఉందని, పేదవారికి ఉచితంగా అందించే వైద్య సేవలు మాధవ సేవతో సమానమని అన్నారు.నేడు ఉచిత మెడికల్ క్యాంపులో పేదవారికి కాగిత రాకేష్,పరసా లక్ష్మీ భావన ఖరీదైన మందులను ఉచితంగా అందించడం అభినందనీయమని బాలాజీ అన్నారు. కృష్ణాజిల్లా మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పరస మధుసూదనరావు మాట్లాడుతూ జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నంలో పేదవారి కోసం మోడ్రన్ ఐ కేర్ ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి సీనియర్ డాక్టర్లతో ఉచితంగా వైద్యము మందులు అందించడం ఆదర్శమైన కార్యక్రమమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హసిమ్ బేగ్ మాటలతో దీపావళి పండుగ రోజున డాక్టర్లు తమ కుటుంబంతో కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా వైద్య శిబిరంలో పాల్గొని ఉచితంగా మందులు అందించటం సంతోషదాయకమన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బావ ప్రసాద్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాలలో వైద్యం అందిన పేదవారికి ఈ విధమైన ఉచిత మెగా శిబిరాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వైద్య శిబిరం నిర్వహించి సుమారు 300 మందికి పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మోడరన్ ఐ కేర్ యజమాని ఎండి. నియాజ్ ను అందరు అభినందించారు.

## చేజర్లలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**చేజర్ల టిడిపి మండల అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్**




**చేజర్ల అక్టోబర్ 21 (వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సూచనలతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏటూరు తెలుగుదేశం పార్టీ నాయకులు సిహెచ్ రామానాయుడు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో కలెక్టర్



**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 21( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో కలెక్టర్ జి.లక్ష్మి శ సమావేశం నిర్వహించారు. మండలానికి సంబంధించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ నెల 23న కేంద్ర అధికారుల బృందం పెనుగంచిప్రోలు మండలంలో పర్యటించనుందని తెలిపారు. ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం కింద మండలంలో చేపట్టిన చర్యలు, ఇచ్చిన ఫలితాలను బృందం పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు.









పెనుగంచిప్రోలు లో కలెక్టర్ లక్ష్మీ శ పర్యటన.....వార్తా ప్రభ,

## 24న మదర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఐక్యరాజ్య సమితి దినోత్సవం.

**-పోస్టర్ ఆవిష్కరించిన తాసిల్దార్ జె సుశీల దేవి.**



**రెడ్డిగూడెం అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అక్టోబర్ 24 ఐక్యరాజ్య సమితి దినోత్సవం పురస్కరించుకొని అంతర్జాతీయ గుర్తింపు పొందిన మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తూ ఈ కార్యక్రమంలో నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ చేస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు డాక్టర్ మల్లాది ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితి దినోత్సవ వార్షికోత్సవం పోస్టర్ ను రెడ్డిగూడెం మండల మేజిస్ట్రేట్ మరియు తహశీల్దార్ జె. సుశీల దేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏడాది అక్టోబర్ 24న ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటారు. అంతేకాదు ఈ రోజు ప్రాముఖ్యత, ఏవిధంగా ఏర్పాటైంది తదితర విషయాలను స్మృతి పథంలోకి తీసుకురావడమే కాక రాబోయేతరాలకు చాటి చెప్పేలా ఈ దినోత్సవాన్ని అన్ని దేశాలు కలిసి ఘనంగా నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ సామాజిక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో పాటు ప్రపంచ దేశాల మధ్య శాంతి, భద్రత, సహకారం మరియు అభివృద్ధిని ప్రోత్సహించే ఐక్యరాజ్యసమితి లక్ష్యాలను ప్రజలకు అవగాహన కల్పిస్తూ తెలియజేయడం కోసం ఐక్యరాజ్యసమితి వార్షికోత్సవం కార్యక్రమాలు ఏర్పాటు చేయటం చాలా అభినందనీయమని ఈ సందర్భంగా మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ కమిటీ ని తాసిల్దార్ అభినందించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి పుల్లయ్య. సంస్థ కోఆర్డినేటర్ సిహెచ్ అశోక్ కుమార్. రిపోర్టర్ వనపర్ల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లా సూర్యచంద్రరావు 71వ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**అమలాపురం అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జై ఆంధ్ర ఉద్యమ నాయకుడు, కాపు రిజర్వేషన్ పోరాట సమితి కన్వీనర్ మరియు కాపురత్న కీర్తిశేషులు నల్లా సూర్యచంద్రరావు గారి జయంతి నల్లా సూర్య చంద్రరావు గారి తనయులు నల్లా అజయ్ మరియు సంజయ్ ఆధ్వర్యంలో గండువీధి ,మహిపాల వీధి, నల్లా గార్డెన్ లలో గల చంద్రరావు గారి విగ్రహలకు కుటుంబ సభ్యులు నల్లా విష్ణుమూర్తి, నల్లా పవన్ కూమార్ మరియు స్థానిక నాయకులతో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు తదుపరి అమలాపురం ఏరియా హాస్పిటల్ నందు పెషెంట్లకు మరియు హరి మనోవికాస కేంద్రం, లూయి అంధుల పాఠశాల నందు పాలు మరియు బ్రెడ్ అందించడం జరిగింది. తదుపరి నల్లా పవన్ మాట్లాడుతూ చంద్ర రావు గారు ప్రజలందరికీ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటం చేసి ఎన్నో విజయవంతమైన ఉద్యమాలు చేశారు అని ఇప్పటికీ ఆయన వారసులు గా కుటుంబ సభ్యులు అందరూ ఆయన అశయసాధన కోసం బడుగు బలహిన వర్గాల కు అండగా ఉంటాము అని తెలిపారు . ఈ కార్యక్రమంలో నల్లా విష్ణుమూర్తి, నల్లా పవన్ నల్లాచంద్రరావు తనయులు నల్లా అజయ్, సంజయ్, తిక్కిరెడ్డి సురేష్,గంపాల గోవింద్ , దార్లంక సురేష్,గోకరకొండ సాయిధర్, రావూరి మధన్ రావూరి స్వామి,వింటే ధిలిప్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వాసవీ క్షేత్రంలో భక్తి శ్రద్ధలతో ఆకాశదీపం పూజా కార్యక్రమం



**పెడన అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొనిపెడన పట్టణ ఆర్యవైశ్య సంఘంలి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రమునందు శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు గారి నేతృత్వంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) మంజులత దంపతులచే ఆకాశదీపం పూజా కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి మాట్లాడుతూ శ్రీ వాసవీ క్షేత్రంలో కార్తీక మాసం నెల రోజులు ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు ఆకాశదీపం పూజా కార్యక్రమం నిర్వహిస్తామని కావున ఈ కార్యక్రమంలో భక్తులందరూ విరివిగా పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని డా. కొల్లూరి భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పట్టణ కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన శ్రీ వాసవి మహిళా మండలి కార్యవర్గ సభ్యులు ఓం నమశ్శివాయ అన్నపూర్ణాష్టకం లింగాష్టకం అత్యంత భక్తిశ్రద్ధలతో చదివారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు కార్యదర్శి జవ్వాజి నాగు సభ్యులు కొల్లిపర నాగార్జున కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయ దుర్గ కార్యవర్గ సభ్యులు జల్లూరి గంగాభవాని జల్లూరి శిరీష పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొల్లూరి మంజులత కోశాధికారి పొన్నూరు అపర్ణ కార్యవర్గ సభ్యులు కోడూరు మణి సభ్యులు కొల్లిపర అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిలిపివేయాలి - -పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్



**తోట్లవల్లూరు,అక్టోబర్21 (వార్తా ప్రభ):** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ప్రభుత్వం వెంటనే నిలుపుదల చేయాలని పామర్రు మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మండలంలోని భద్రిరాజుపాలెంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం "రచ్చబండ – కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది . ఈ సందర్భంగా కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలకు విద్య, వైద్యం అందుబాటులోకి తేవాలన్న ఒక మంచి ఉద్దేశ్యంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడం అంటే దానికి అనుసంధానంగా ఏర్పడే బోధనాసుపత్రులను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టడం కిందకే వస్తుందన్నారు. పేద ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను దూరం చేయాలన్న దురుద్దేశంతోనే కూటమి ప్రభుత్వం ఈ కుట్రలకు తెరతీసిందనీ ఆరోపించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఎంత మాత్రం సహించే ప్రసక్తి లేదని, అందులో భాగంగానే పార్టీ అధినాయకుడు వైయస్ జగన్ పిలుపు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సంతకాలు చేయడం ద్వారా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ ఈడుపుగంటి రాజామణి, జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కళ్ళం వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచులు కొక్కిలిగడ్డ హేమలత, పెనుమత్సరాధిక, నాయకులు మోర్ల రామచంద్రరావు, నడకుదురు రాజేంద్ర, చింతలపూడి గవాస్కర్ రాజు, ఆరేపల్లి జగన్మోహన్ రావు, షేక్ హుస్సేన్, చాగంటి తిరుమలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీవీఆర్ జన్మదిన వేడుకలు





**తోట్లవల్లూరు అక్టోబర్ 21 (వార్తాప్రభ):** గరికపర్రు గ్రామానికి చెందిన బి.వి.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ అధినేత బొమ్మారెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.వి.ఆర్ యూత్ ప్రతినిధులు బోలెం కోటేశ్వరరావు(కోటి), వీరంకి బాల గౌడ్ ఆధ్వర్యంలో స్థానికంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కోదండ రామాలయంలో విశేష పూజలు, హెూమాలతో పాటు, కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్.టి.ఐ రాష్ట్ర కో కన్వీనర్ , గురజాడ మాజీ సర్పంచ్ జంపాన శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.తోట్లవల్లూరులోని లయన్స్ క్లబ్ అనాధల సేవా నిలయం ,వీరంకిలాకు శిరీష రీహాబిలేషన్ సెంటర్ తోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో పలువురు పేదలకు బివిఆర్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమ్మమూరు సర్పంచ్ బొమ్మ రెడ్డి వెంకట్ రెడ్డి ,బివిఆర్ యూత్ విభాగం ప్రతినిధులు బయ్యవరపు దుర్గాప్రసాద్, కోస్తా జిల్లాల కన్వీనర్ బేతపూడి జోగేశ్వరరావు, బి.శివ పార్వతి, పొట్లూరి గోపాలకృష్ణ ,మరీదు జలధర్ శ్యామ్, కె.కరుణాకర్,వీరంకి పవన్, వెలివేల నాగరాజు,బి.రామకృష్ణ బివిఆర్ యూత్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కీలక ప్రగతి సూచికల్లో ప్రతి శాఖా ఏ గ్రేడ్ సాధించాలి



**విజయవాడ, అక్టోబర్ 21 (వార్తాప్రభ)**కీలక ప్రగతి సూచిక(కే పి ఐ) ల లో జిల్లా ర్యాంకు ముందంజలో ఉండాలంటే ప్రతి శాఖా ఉత్తమ పనితీరు కనబరచాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులకు సూచించారు. స్థానిక కలెక్టరేట్ లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కీలక ప్రగతి సూచికల (కే పి ఐ) ల పై కలెక్టర్ అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... కొన్ని శాఖలు బి,సి గ్రేడులలో ఉన్నాయని దీనివలన జిల్లా ర్యాంకు ప్రభావితం అవుతోందని చెప్పారు. కే పి ఐ లలో ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేసి ప్రతి శాఖ తప్పనిసరిగా ఏ గ్రేడ్ సాధించాలన్నారు. అన్ని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలలో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు (ఈ హెచ్ ఆర్) నిర్వహించాలని చెప్పారు. ప్రతి చిన్నారి అంగన్వాడీ కేంద్రానికి వచ్చేలా చర్యలు చేపట్టాలని, వయసుకు తగిన ఎత్తు, ఎత్తుకు తగిన బరువు ఉండేలా చూడాలని చెప్పారు. పట్టణ ప్రాంతాలలో ఇంటి నుంచి చెత్త సేకరణ 100% జరగాలని చెప్పారు. ఐటిఐ విద్యార్థులకు యాడ్ ఆన్ కోర్సుగా కృత్రిమ మేధ(ఏఐ) నేర్పించాలని ఆదేశించారు. జిల్లా విపత్తు తగ్గింపు వ్యూహాన్ని అన్నిచోట్ల అమలు చేయాలని చెప్పారు.

# జీడిమెట్ల పోలీసులు యువతకు స్ఫూర్తి

**- మహా రక్తదానంతో వందల మంది ప్రాణాలకు రక్షకులయ్యారు**

**- ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్‌కు నిమ్స్ డైరెక్టర్ సన్మానం**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21, (వార్తాప్రభ) :** శాంతిభద్రతల పరిరక్షణలో నిర్విరామంగా సేవలందిస్తోన్న నగర పోలీసులు మహా రక్తదానంతో వేలాదిమంది ప్రాణాలకు రక్షకులయ్యారని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప కొనియాడారు. మంగళవారం నిమ్స్ ఆసుపత్రిలో అదనపు సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ భాస్కర్‌తో కలిసి జీడిమెట్ల ఠాణా ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్‌ను సన్మానించారు. పోలీసులు అమరవీరుల దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల ఠాణాలో మహా రక్తదానం ఏర్పాటు చేయగా.. 412 మంది స్థానికులు పాల్గొని రక్తదానం చేశారు. ఇందులో 146మంది నిమ్స్ బ్లడ్ బ్యాంకుకు రక్తాన్ని దానం చేశారు. వీరి రక్తం వేలాదిమంది ప్రాణాల్ని నిలుపుతుందని, నేటి యువతకు స్ఫూర్తినిచ్చేలా ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం గొప్ప విషయమని డైరెక్టర్ అభినందించారు. ప్రస్తుతం అత్యవసర కేసులు, అవయవ మార్పిడి సమయంలో రక్తం కొరత ఇబ్బందిగా మారుతోందన్నారు. జీడిమెట్ల పోలీసులు స్ఫూర్తితో యువత రక్తదానానికి ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మల్లేశ్ మాట్లాడుతూ.. రక్తదానం చేసేందుకు చాలామంది భయపడుతుంటారని.. ఒక్కసారి చేస్తే దాని విలువ తెలిసి ప్రతీసారి నిలబడేందుకు చాలా మంది ముందుకొస్తుంటారన్నారు. ఆ భయాన్ని పోగొట్టేందుకు, రక్తదానం విలువ చెప్పేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. 412 మంది ముందుకొచ్చి రక్తదానం చేశారని.. ఇందులో ఎక్కువ మంది మొదటిసారి దాతలే ఉన్నారన్నారు. ఈ రక్తనిల్వల్లో నిమ్స్ కి 146.. మిగతావి తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ కి అందజేసినట్లు తెలిపారు.

# విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణి




**మైలవరం అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి):**మైలవరం పట్టణంలోని శాంతినగర్, ఆర్ సి ఎం చర్చి విచారణ దేవాలయం పరిధిలో ని 16 సంఘాలకు చెందిన కుటుంబాలలో వివిధ కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేసి ఒక్కో విద్యార్థికి 6 లాంగ్ నోటు పుస్తకాల చొప్పున సంస్థ డైరెక్టర్ రెవ.ఫా.కొలకాని మరియన్న చేతులు మీదుగా మంగళవారం ఉచితంగా అందజేశారు. అనంతరం ఫాదర్ మరియన్న మాట్లాడుతూవిజయవాడ కతోలిక మేత్రాసనములో అంతర్భా గముగా ఉన్న దయసిస్ ఎడ్యుకేషనల్ సొసైటీ తరపున నోటు పుస్తకాలు వచ్చాయని తెలిపారు. ఎంతో మంది ఉదారతత్వంతో ముందుకు వచ్చి సహాయం చేశారని వారి సహాయంతో నిరుపేద విద్యార్థులకు ఈ పుస్తకాలు అందించగలుగుతు న్నామని పేర్కొన్నారు. విజయవాడ కతోలిక మేత్రాసన పీఠాధిపతి శ్రీ శ్రీ తెలగతోటి జోసెఫ్ రాజారావు కి మనమీద వున్న ప్రేమచేత ఇవి పంపించారని తెలిపారు.మైలవరం విచారణ గురువు రెవ. ఫా. కె. అనీల్ ఫ్రాన్సిస్ విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ 16 సంఘముల్లోని సుమారుగా 200 మందికి ఈ నోటు పుస్తకాలు మేత్రాసనము తరపున అందించామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ పుస్తకాలు ఉపయోగించుకొని క్రమశిక్షణతో, దైవ భయము, విద్యాబుద్ధులతో, దేవుని జ్ఞానము కలిగి బాగా చదువుకొని భవిష్యత్ లో ఉన్నతులుగా ఎదగా లని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మైలవరం విచారణ ఉపదేశకులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ తాళలేక కౌలు రైతు ఆత్మహత్య



**మైలవరం: అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అప్పుల బాధ భరించలేక కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణ శివారు సీతారాంపురం తండా లో మంగళవారం చోటు చేసుకుంది.సేకరించిన వివరాల ప్రకారం సీతారాంపురం తండాకు చెందిన భూక్య సక్రు (55) కు భార్య లక్ష్మి తో కలిసి కౌలుకు పొలాలు తీసుకొని వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు.ఎకరం రూ. 20 వేలు ఇచ్చి 4 ఎకరాల పొలం కౌలుకు తీసుకొని ఎకరానికి రూ. 1.50 లక్షలు చొప్పున పెట్టుబడి పెట్టి మిర్చి సాగుచేస్తున్నాడు. ఇలా మూడేళ్ల పాటు పెట్టుబడుల కోసం బయట అప్పులు చేసి వ్యవసాయానికి రూ. 15 లక్షల వరకు పెట్టుబడి పెట్టాడు.అరకొర వచ్చిన ఆదాయంతో వడ్డీలు కట్టడానికే సరిపోయింది.అప్పు అప్పుగానే మిగిలింది. దీంతో అప్పుల విషయమై భార్య భర్తల మధ్య గొడవలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో తీవ్ర మనస్థాపానికి గురైన సక్రు మంగళవారం తెల్లవారుజామున తన కౌవులకు వ్యవసాయం చేస్తున్న భూమిలోనికి వెళ్లి పురుగు మందు తాగి స్పృహ తప్పి పడిపోయాడు. సమీపంలోని పొలాల్లో పనిచేస్తున్న కూలీలు సమాచారం అందించడంతో కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకొని కొన ఊపిరితో ఉన్న సక్రుని మైలవరంలోని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకొని విచారించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్సై సుధాకర్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బి.సి ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక.



**గుంటూరు, అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బి.సి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభ ను గుంటూరులో ఆదివారం శివ పూర్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుంచి వందలాది మంది సభ్యులు హాజరై బి.సి ఉద్యోగుల సంక్షేమం కొరకు కొన్ని డిమాండ్లను తీర్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకొన్నారు. అలాగే ప్రకాశం జిల్లా గౌరవాధ్యక్షులుగా ఒంగోలుకు చెందిన సుబ్బారావును, జిల్లా అధ్యక్షులుగా గిద్దలూరుకు చెందిన డాక్టర్ మొర్రి. పిచ్చయ్య యాదవ్ ను, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఒంగోలుకు చెందిన మధుబాబును, జిల్లా ఉపాధ్యక్షులుగా మార్కాపురానికి చెందిన శివ శంకర్ ను ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు , ప్రధాన కార్యదర్శి భట్టా భాస్కర్ లు ఎన్నుకొని ప్రమాణ పత్రాన్ని అందజేశారు. మార్కాపురానికి చెందిన బాలయ్యను మరియు దర్శికి చెందిన కీర్తి లను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని బి.సి ఉద్యోగులందరిని సమీకరించి ఉద్యోగ సంక్షేమ కార్యక్రమాలు చేస్తామని, సంఘ బలోపేతానికి క్రియాశీలకంగా పని చేస్తామని తెలిపారు.

# గ్రామాల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**నూతన ఎంపీడీవో కు కో-ఆప్షన్ సభ్యులు పఠాన్ నాగులు మీరా విజ్ఞప్తి**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 21(వార్తా ప్రభ ప్రతినిధి):**ఇబ్రహీంపట్నం మండలం నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన డి శకుంతల ను మండల కో-ఆప్షన్ సభ్యులు పఠాన్ నాగుల్ మీరా మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం మండల పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా తాగు నీరు మరియు డ్రైనేజీ సమస్య ఉందని వెంటనే అన్ని గ్రామాలలో పారిశుద్ధ్యం మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కేతనకొండ గ్రామంలో వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న మోటార్ చెడిపోయి చాలా రోజులైందని, దానివలన కొన్ని ప్రాంతాలకు మంచినీటి సమస్య ఏర్పడిందని వెంటనే దాన్ని రిపేరు చేయవలసిందిగా కోరారు. తప్పకుండా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎంపీడీవో హామీ ఇచ్చారు.

# ఆశ్రమాలకు యాచకుల తరలింపు

**మానవత్వం చాటుకున్న ఇబ్రహీంపట్నం పోలీస్**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 21(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఏ దిక్కు లేకుండా అనాధలుగా, వృద్ధులు,యాచకులుగా జీవనం గడుపుతూ, ప్రమాదాలకు గురై మృతి చెందుతున్నారు. అలాంటి వారి పట్ల మానవత్వం చూపించి వృద్ధాశ్రమాలకు తరలించారు ఇబ్రహీంపట్నం పోలీసులు. ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో సిఐ చంద్రశేఖర్ ఆదేశాలతో ఇప్పటికీ రెండు దఫాలుగా యాచకులను, అనాధరాలను ఆశ్రయాలకు తరలించారు. మంగళవారం మరోసారి దిక్కు లేకుండా తిరుగుతున్న వారిని గుర్తించి ఆశ్రమాలకు తరలించారు.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ ఎస్ఐ బి లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సి ఐ చంద్ర శేఖర్ పర్యవేక్షణలో నేషనల్ హైవే కి అనుకోని ఉన్న బస్ షెల్టర్ లో నివాసం ఉంటూ యాచకత్వం సాగిస్తూన్న అనాధలు, వృద్ధులు,మతిస్థిమితం లేని వారిని గుర్తించి ప్రత్యేక వాహనంలో వృద్ధాశ్రమాలకు తరలించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్విమ్మింగ్ పోటీలలో కోల్ బెల్ట్ ప్రతిభ!!

*రాష్ట్రస్థాయిలో గోల్డ్, సిల్వర్ మెడల్స్*

*"ఫ్రీ స్టయిల్, బ్రెస్ట్ స్ట్రోక్"లలో గర్ల్స్, బాయ్స్ అదుర్స్*

*సీనియర్ కోచ్ కృష్ణమూర్తి ట్రైనింగులో మెరిసిన ముత్యాలు*



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 21 (వార్తాప్రభ ప్రతినిధి)**స్విమ్మింగ్ పోటీలలో కోల్ బెల్ట్ ప్రతిభ చూపించినది. పదవ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఈతల పోటీలు 19వ తేదీ ఆదివారం జిహెచ్ఎంసి పరిధిలోని అంబర్ పేట ఇంటర్నేషనల్ స్విమ్మింగ్ పూల్ లో నిర్వహించారు. ఈ పోటీలలో గోదావరిఖని ప్రాంతానికి చెందిన ప్రశాంత్, లావణ్య, రమేష్ కుమార్, రామారావు, శ్రీనిజ 50 మీటర్లు 100 మీటర్ల "ఫ్రీ స్టయిల్, బ్రెస్ట్ స్ట్రోక్"లలో గర్ల్స్, బాయ్స్ అదుర్స్ అనిపించి గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్ కైవసం చేసుకున్నారు. సింగరేణి ఆర్జీవన్ ఏరియా సీనియర్ కోచ్ కృష్ణమూర్తి ట్రైనింగులో రాష్ట్రస్థాయిలో మెరిసిన ముత్యాలకు కోలు బెల్ట్ ప్రాంత వ్యాప్తంగా హర్షాతిరేకాలు అభినందనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మేరకు మంగళవారం ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ సైతం విజేతలను అభినందించి సన్మానించారు. రాబోవు రోజుల్లో మరిన్ని మెడల్స్ సాధించాలి అని సూచించారు.

# ఇల్లు లేని పేదలందరికీ హౌసింగ్ స్కీమ్ వర్తింప చేయండి

**కేంద్ర మంత్రికి బాపట్ల ఎంపీ తెన్నేటి వినతి**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 21:** కేంద్ర గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాలు , విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ని దీపావళి పండుగ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. ఈ సమావేశంలో బాపట్ల పార్లమెంట్ పరిధిలోని ఇల్లు లేని పేదలు అందరికి హౌసింగ్ స్కీమ్ వర్తింపచేయాలని కోరటం జరిగింది. అదేవిధంగా విద్యుత్ శాఖకు సంబంధించి బాపట్ల పార్లమెంట్ పరిధిలో విద్యుత్ ప్రాజెక్ట్ ఒకటి ఏర్పాటు చేయవలసిందిగా కోరటం పార్లమెంట్ సభ్యునిగా అభ్యర్థించటం జరిగింది. ఈ ప్రాజెక్ట్ గురించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటాము అని మంత్రి చెప్పి ఉన్నారు. ఈ ప్రాజెక్ట్ వస్తే గ్రిడ్ కనెక్టివిటీ వచ్చి ప్రత్యక్ష మరియు పరోక్ష ఉద్యోగ అవకాశాలు వస్తాయనీ మంత్రి కి పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ వివరించారు.

# పామూరులో సీఐ భీమా నాయక్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవం



**కనిగిరి అక్టోబర్ 21 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరులో సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం పోలీసు అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం పోలీస్ స్టేషన్లో అమరవీరుల చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్, ఎస్సైలు కిషోర్ బాబు, వెంకటేశ్వర్ నాయక్, కృష్ణ పావని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కవులూరు పోస్ట్ ఆఫీస్ లో ఖాతాదారుల సొమ్ము గోల్ మాల్

## కొండపల్లి పోస్ట్ ఆఫీస్ కి క్యూ కడుతున్న ఖాతాదారులు.. ఆందోళనలో ఖాతాదారులు

- చేతివాటం ప్రదర్శించిన పోస్ట్ మాస్టర్
- సుకన్య సమృద్ధి యోజన, ఆర్ డి, సేవింగ్స్ ఖాతాల నుంచి సొమ్ము స్వాహా
- 9నెలల నుంచి కొనసాగుతున్న డబ్బు స్వాహా వ్యవహారం
- ఖాతాదారుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోస్టల్ శాఖ అధికారులు.



**కష్టపడి కూడగట్టుకున్న ప్రజల సొమ్మును పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారిణి స్వాహా చేసింది. తల్లిదండ్రులు తమ కూతుళ్లు, మనుమరాళ్లు పేరుమీద కట్టుకుంటున్న ఆర్డీ,సుకన్య సమృద్ధి యోజన పథకాలు అలాగే వృద్దులు సేవింగ్స్ ఖాతాలే లక్ష్యంగా దాదాపు 1000 మంది కి పైగా ఖాతాల నుంచి లక్షల్లో సొమ్ము స్వాహా చేసినట్లు తెలిసింది. ఈ ఘటన ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం, కవులూరు గ్రామ పోస్ట్ ఆఫీస్ లో చోటుచేసుకుంది. ఇటీవల పోస్టల్ శాఖ ఉన్నతాధి కారులు కవులూరు పోస్ట్ ఆఫీస్ లో సాధారణ తనిఖీలు చేపట్టగా ఖాతాదారుల సొమ్ము పెద్ద మొత్తంలో దుర్వినియోగం అయినట్లు గుర్తించారు. దీంతో మంగళవారం పోస్టల్ శాఖ అధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టారు. పోస్ట్ ఆఫీస్ లో దాచుకున్న సొమ్ము దుర్వినియోగం అయ్యాయని తెలియడంతో ఖాతాదారులు ఒక్కొక్కరిగా పోస్ట్ ఆఫీస్ కి చేరుకొని ఆందోళన కు దిగారు. కడుపు కట్టుకొని దాచుకున్న డబ్బు ను పోస్ట్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగి మాయం చేయడం ఏంటని ఖాతాదారులు ఆగ్రహం వ్యక్తంచేశారు. పొదుపు,రికరింగ్ డిపాజిట్ (RD), సుకన్య సమృద్ధి యోజన,పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, సేవింగ్స్ వంటి దాదాపు 1000 నుంచి 1200 ల మంది ఖాతాల్లో నుంచి ఆ అధికారిణి లక్షల్లో డబ్బు విత్ డ్రా చేసినట్లు ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. తాము దాచుకున్న డబ్బులు తిరిగి ఇచ్చేయాలంటూ బాధితులు వేడుకుంటున్నారు. వివరాలలోకెళితే............**

**జి.కొండూరు,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం కవులూరు గ్రామంలో పోస్టాఫీసులో లక్షల్లో నిధులు గోల్‌మాల్ అయినట్లు ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. వృద్ధులు, మహిళల సేవింగ్స్, అలాగే తల్లిదండ్రులు తమ కూతుళ్లు, మనుమరాళ్లు పేరుమీద నెల నెలా రూ.1000 నుంచి రూ. 5000 లు లేదా ఏడాది కి ఒకేసారి రూ. 50 వేలకు పైగా కట్టుకుంటున్న సుకన్య సమృద్ధి యోజన,ఆర్డీ (RD) పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఖాతాలే లక్ష్యంగా పోస్ట్ మాస్టర్ ఈ అవినీతికి పాల్పడింది. పోస్ట్ఆఫీస్లో నిధులు గోల్ మాల్ అయ్యాయని తెలుసుకున్న ఖాతాదారులు లబోదిబోమంటున్నారు. తాము దాచుకున్న డబ్బులు తిరిగి ఇచ్చేయాలంటూ పోస్ట్ ఆఫీస్ ముందు ఆందోళనకు దిగారు.

**నిధులు గోల్ మాల్ వ్యవహారం బయట పడిన ఉదాంతం:** గ్రామానికి చెందిన చెరుకూరి వెంకట నరసింహారావు తన భార్య శ్రీదేవి పేరుతో సేవింగ్ అకౌంట్ ఓపెన్ చేసి ప్రతి నెలా కొంత డబ్బు దాచు కుంటున్నాడు. అయితే అకౌంట్ బుక్ లో రూ.80 వేల వరకు ఎంటర్ చేసి ఉంది. కాని ఆన్లైన్ లో కేవలం రూ. 10 వేలు మాత్రమే చూపిస్తుందని పోస్టల్ శాఖ తనిఖీ అధికారులు గురించారు. ఈ ఒక్క ఖాతానే ఇలా చూపిస్తుందా లేక ఇంకా ఎవరిఖాతాలైన తేడా ఉన్నాయా? అని అనుమానం వచ్చి తనిఖీ అధికారులు అక్టోబర్ 19వ తేదీ ఎంక్వయిరీ చేయగా చాలా ఖాతాల్లో డబ్బులు మాయం అయినట్లు వారి దృష్టికి వచ్చింది. ఖాతాదారులు దాచుకున్న డబ్బులు కావాలని అడుగుతుంటే ఆ పోస్ట్ మాస్టర్ డబ్బులు ఇవ్వకుండా తప్పించుకునే ధోరణితో వ్యవహరించడంతో అనుమానం వచ్చి కొండపల్లి హెడ్ పోస్ట్ ఆఫీస్ కి వెళ్లి అకౌంటు చెక్ చేయించ గా బ్యాలన్స్ లో వ్యత్యాసం ఉన్నట్లు చూపించ డంతో ఖాతాల్లో సొమ్ము గోల్ మాల్ అయినట్లు బయట పడింది. దీంతో పోస్టల్ శాఖ అధికారులు మంగళవారం గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ కి వచ్చి ఎంక్వైరీ మొదలుపెట్టారు. ఈ ఎంక్వైరీ లో ఎంత మేర సొమ్ము గోల్ మాల్ అయ్యిందో తెలియాల్సి ఉంది. అయితే ఎంక్వయిరీ పూర్తయిన తర్వాత మాత్రమే ఎంత సొమ్ము గోల్ మాల్ అయ్యింది చెప్పగలమని విచారణ అధికారులు చెబుతు న్నారు.

**ఒక్కొక్క ఇంటిలో ఇద్దరు నుంచి ముగ్గురికి ఖాతాలు:** పోస్ట్ ఆఫీస్ లో వృద్దులు, మహిళల సేవింగ్స్, ఆర్ డి, సుకన్య సమృద్ధి యోజన, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి ఖాతాలు ఒక్కొక్క ఇంటి నుంచి ఇద్దరూ లేదా ముగ్గురికి ఖాతాలు ఉన్నాయి. వీరు ప్రతి నెల ఖాతాలో 500 ల నుంచి 5000 ల రూపాయల వరకు ప్రతి నెలా జమ చేస్తున్నారు. మరి కొంతమంది అయితే సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ఏడాది కి ఒకేసారి రూ. 50 వేలు కు పైగా ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఈ లెక్కన గ్రామంలో 1000 నుంచి 1200 మంది ఖాతాదారులు ఉన్నారు. ఈ ఖాతా ల నుంచి లక్షల రూపాయలు సొమ్ము ను పోస్ట్ మాస్టర్ స్వాహా చేసి ఉంటారని ఖాతాదారులు గగ్గోలు పెడుతున్నారు. ఖాతాదారులు సొమ్ము చెల్లించినప్పుడు పుస్తకాల్లో ఎంట్రీ వేయకుండా, కొన్ని ఎంట్రీ వేసి ఆన్లైన్ చేయడం లేదు. ఖాతా బుక్ లు కూడా ఖాతాదారులకు ఇవ్వకుండా పోస్ట్ మాస్టర్ పుస్తకాలను నెలల తరబడి తన వద్దే పెట్టుకుంటుందని, అడిగితే ఇవ్వడం లేదని ఖాతాదారులు వాపోతున్నారు. ప్రతినెలా వచ్చి పోస్ట్ మాస్టర్ (మహిళా ఉద్యోగి)కి డబ్బులు ఇస్తున్నామని, డబ్బులు కట్టినట్లు మెసేజ్ కూడా రావడం లేదని అడిగితే సర్వర్ బిజీ అని పోస్ట్ మాస్టర్ చెబుతున్నారని ఖాతాదారులు పెప్పడం విశేషం. మరి కొంతమంది పోస్ట్ మాస్టర్ పై నమ్మకంతో ప్రతి నెల ఫోన్ పే కూడా చేస్తున్నామ ని ఖాతాదారులు చెబుతున్నారు. విషయం బయటకు పొక్కకుండా రహస్యంగా పోస్టల్‌శాఖ అధికారులు విచారణ జరుపుతున్నారు. అయితే స్వాహా చేసిన సొమ్ము లక్షల్లో ఉండే అవకాశం ఉందని బాధితులు వాపోతున్నారు. ఈ గోల్ మాల్ తతంగం గత 9నెలల నుంచి జరుగుతు న్నట్లు సమాచారం.

**కొండపల్లి పోస్ట్ ఆఫీస్ కి క్యూ కడుతున్న ఖాతాదారులు:** కవులూరు పోస్ట్ ఆఫీస్ లో నిధులు గోల్ మాల్ అయ్యాయని తెలియడంతో తమ అకౌంట్ లో డబ్బులు ఉన్నాయో లేవోనని ఆన్లైన్ లో చెక్ చేయించుకునేందుకు ఖాతాదారులు కొండపల్లి హెడ్ పోస్ట్ ఆఫీస్ కి క్యూ కడుతున్నారు. ఆన్లైన్ లో చెక్ చేయించుకున్న చాలా మంది ఖాతాదారులు గత కొన్ని నెలలుగా తమ ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని ఆందోళనలో ఉన్నారు.

**నాకు రూ. 54 వేలు రావాలి. అడుగుతుంటే ఇవ్వడం లేదు**

నేను మూడు సంవత్సరాల పాటు కవులూరు పోస్ట్ ఆఫీస్ లో నెలకు రూ. 1500 లు కట్టాను. నాకు రావాల్సిన రూ. 54 వేలు మరియు ఆ మొత్తానికి వడ్డీ కలిపి ఇవ్వాలి. ఇస్తామని పోస్ట్ మాస్టర్ సంతకాలు చేయించు కుంది. సంతకాలు పెంచుకొని కూడా నెల రోజులు పైన అవుతుంది. ఇంతవరకు నా డబ్బులు నాకు ఇవ్వలేదు. అదేమని అడిగితే ఇస్తాంలే అని ఆమె అంటున్నారు.




–చెరుకూరి గంగయ్య, కవులూరు

**నా భార్య ఖాతాలో రూ. 80 వేలు ఉండాలి. కాని 10 వేలు మాత్రమే ఉన్నాయి అంటున్నారు**



పోస్ట్ ఆఫీస్ లో నా భార్య శ్రీదేవి పేరుతో సేవింగ్ అకౌంట్ ఉంది. మా దగ్గర డబ్బులు ఉన్నప్పుడల్లా అకౌంటులో వేస్తున్నాము. ఆమె అకౌంట్లో మొత్తం 80 రూపాయలు ఉండాలి. పోస్ట్ ఆఫీస్ అధికారులు ఆన్లైన్లో 10 వేల రూపాయలు మాత్రమే ఉన్నాయని అంటున్నారు. అదేమని అడిగితే మీ డబ్బులు ఎక్కడికి పోవు వస్తాయి అని చెబుతున్నారు. ఎప్పుడు ఇస్తారోతెలియదు. వృద్ధాప్యంలో ఆసరాగా ఉంటాయనుకున్న సొమ్ములు కాస్త కాజేశారు. నా డబ్బులు నాకు ఇప్పించండి.

–చెరుకూరి వెంకట నరసింహారావు, కవులూరు.

**ప్రతి ఏటా నా కుమార్తె పేరుతో రూ.50 వేలు కడుతున్నాము**



నా కుమార్తె సుస్మిత కవులూరు పోస్ట్ ఆఫీస్ లో సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ప్రతి సంవత్సరం రూ. 50,750 లు కడుతున్నారు. అకౌంట్ లో ఎంత ఉన్నాయో తెలియదు.

– చెరుకూరి రజని, కవులూరు

## 22న దేవస్థానాల హుండీల లెక్కింపు..

### –ఈ.వో. కె.వి. గోపాలరావు

- తలనీలాలు ప్రోగుచేసుకునే హక్కు నిమిత్తం.. అలాగే దేవస్థానమునకు చెందిన షాపు లీజుహక్కు కొరకు.. బహిరంగ వేలం లు..



**గుడివాడ,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** ఈ నెల 22వ తేదీ ఉదయం 10గంటలకు స్థానిక వేంకటేశ్వరస్వామి దేవస్థానం, మధ్యాహ్నం 2 గంటలకు గౌరీశంకరస్వామి దేవస్థానాల హుండీ ఆదాయ లెక్కింపు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవాలయాల కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు తెలిపారు. లెక్కింపులో పాల్గొనేవారు తమ ఆధార్‌కార్డు నకలును దేవస్థాన కార్యాలయంలో సమర్పించాలని కోరారు. తలనీలాలు ప్రోగుచేసుకునే హక్కు నిమిత్తం.. అలాగే దేవస్థానమునకు చెందిన షాపు లీజుహక్కు కొరకు.. బహిరంగ వేలం లు.. శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానములో భక్తులచే సమర్పించిన బడిన తలనీలాలు ప్రోగుచేసుకునే హక్కు మరియు దేవస్థానంనకు సర్వ హక్కు భుక్తములలో గల డోర్ నెం. 13/378లో గల షాపు లీజుహక్కు లు 3సం॥ల కొరకు 22వ తేది బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు దేవస్థానము వద్ద దేవదాయశాఖ అధికారులు, భక్తుల సమక్షమున బహిరంగవేలం నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి కె.వి. గోపాలరావు తెలిపారు. పాటకు హాజరుగువారు ధరావత్తు క్రింద 10వేలు (తలనీలాలు ప్రోగుచేసుకునే హక్కు కొరకు) అలాగే 5వేలు (షాపు లీజుహక్కు కొరకు) ముందుగ చెల్లించి.. తమ యొక్క ఆధార్ కార్డుతో తప్పనిసరిగా (హిందువులు మాత్రమే) హాజరు కావలెనని తెలియజేసారు. పాట అనంతరం హెచ్చు పాటదారుడు పాట మొత్తం సొమ్ము అడ్వాన్సుగా చెల్లించే నిర్ణయం లేని యెడల మీరు చెల్లించిన ధరావత్తు సొమ్ము ఫర్ఫీట్ చేసి మరలా పాట పెట్టు నిర్ణయం మేరకు దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి నిర్వహించబడునని ఈ.ఓ. గోపాలరావు పేర్కొన్నారు. ఇతర వివరములకు దేవస్థానము పనిచేయు వేళలలో సంప్రదించగలరని కోరారు.

## వాసవి జాగృతి క్లబ్ వారిచే రైస్ బ్యాగ్‌ల వితరణ..




**గుడివాడ,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** బండిపై చిరు వ్యాపారం చేసుకుని కొలుసు నాగమల్లేశ్వరి కి బైపాస్ సర్జరీ జరిగిన కారణంగా వాసవి జాగృతి క్లబ్ గుడివాడ వారు ప్రతినెల అమావాస్య రోజున జరుగు గుప్పెడు బియ్యం కార్యక్రమంలో భాగంగా క్లబ్ సభ్యులు యొక్క సహకారంతో 26 కె.జీ.ల రైస్ బ్యాగ్ ని ఈరోజు నాగమల్లేశ్వరి కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు శేగు వెంకట ప్రసాద్ వారి సతీమణి శేగు బబిత క్లబ్ కార్యదర్శి కంతేటి హరినాథ్ బాబు డిస్టిక్ కో ఆర్డినేటర్ గాదె మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గుట్టు చప్పుడు కాకుండా తెలంగాణకు ఆంధ్ర ఇసుక తరలింపు



**తిరువూరు,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** తిరువూరు (మం) అక్కపాలెంలో అక్రమంగా తరలిస్తున్న 5 ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు. ఏ.కొండూరు మండలం నుండి తెలంగాణకు తరలిస్తున్న అక్రమ ఇసుక.. ఇటీవల కాలంలో ఆంధ్ర సరిహద్దు తెలంగాణలో అక్రమ ఇసుక తరలిస్తూ పట్టుబడిన ట్రాక్టర్లు ఇసుక టిప్పర్లు. ఉచిత ఇసుక మాటున యథేచ్ఛగా అక్రమంగా సాగుతున్న ఇసుక రవాణా. తిరువూరు పిఎస్ పరిధిలో సైతం తెలంగాణకు తరలిస్తున్న అనేక టిప్పర్లను పట్టుకున్న సంఘటనలు కోకొల్లలు. అయినప్పటికీ సాగుతూనే ఉన్న అక్రమ ఇసుక దందా వ్యాపారం. లక్షల రూపాయలు లో ఇసుక వ్యాపారం రెవెన్యూ పోలీస్ అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా దందాకు చెక్ పెట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

## ఆనందోత్సహాల నడుమ దీపావళి...





**గుడ్లవల్లేరు,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** కోటి కాంతుల్లో దీపావళి పండుగను అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సహాలతో జరుపుకున్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించి పిండి వంటల్ని చేశారు. పిల్లల నుంచి వద్ధుల వరకు టపాసులను కాల్చేందుకు ఆసక్తి కనబరిచారు. టపాసులు కాలుస్తున్న పిల్లల కళ్లల్లో ఆనంద కాంతుల్ని చూసి తల్లిదండ్రులు ముచ్చట పడ్డారు.

## శ్రీ జ్ఞానసాయి సన్నిధిలో దీపావళి..



**గుడ్లవల్లేరు,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** అంగలూరు శ్రీ జ్ఞానసాయి మందిరంలో దీపావళిని పురస్కరించుని ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మందిర ప్రధాన నిర్వాహకులు యలమంచి నాగమోహన్, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో 27రకాల ద్రవ్యాలతో జ్ఞానసాయికి విశేషాభిషేకాలు చేశారు. బాబావారి గ్రామోత్సవాన్ని వెండి పల్లకీలో చేపట్టారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కార్యక్రమాల్లో నిర్వాహకులు దుగ్గిరాల ఆంజనేయప్రసాద్, నాగవల్లి, తిపిర్నేని రాజా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంటేశ్వరుని సన్నిధిలో దీపావళి పూజలు...



**గుడ్లవల్లేరు,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి సన్నిధిలో దీపావళి పూజలను వైభవంగా నిర్వహించారు. వెంకటేశ్వరునికి వేద మంత్రోచ్ఛరణ నడుమ వేద పండితులు విశేషాభిషేకాలు చేపట్టారు. అధికసంఖ్యలో భక్తులు విచ్చేసి అన్న ప్రసాదాలను స్వీకరించారు. మెయిల్ అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి భక్తిప్రపత్తులతో స్వామివారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు.

## రామిశెట్టి బ్రదర్స్ 25వేల రూపాయలు వితరణ



**విస్సన్నపేట,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ప్ర ప్రథమంగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ ఏసి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంనకు టిడిపి నాయకులు రామిశెట్టి బ్రదర్స్ పాతికవేల రూపాయలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాయల సుబ్బారావుకు వితరణగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అభినందించిన వికాస్ విద్యాసంస్థల డైరెక్టర్ నరెడ్ల వేమన నర్సిరెడ్డి



**విస్సన్నపేట,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని వికాస్ టెక్నో స్కూల్ 10వ తరగతి చదువుతున్న ఆర్ శ్రీ రామ్ అండర్ 17 బాలుర విభాగంలో వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడంతో వికాస్ విద్యాసంస్థల డైరెక్టర్ నరెడ్ల వేమన నర్సిరెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తమ విద్యా సంస్థ నుండి బుధవారం గుడివాడ లో జరిగే జిల్లా సాయి వాలీబాల్ పోటీలకు అర్హత సాధించడం జరిగిందన్నారు.

## వెనిగండ్ల కమ్యూనిటీ ఫ్రిడ్జ్ ఏర్పాటు అభినందనీయం

### –ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి..






**గుడివాడ,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోదరుడు రామకృష్ణ కుమారుడు పృథ్వీ పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియం వద్ద వెనిగండ్ల కమ్యూనిటీ ఫ్రిడ్జ్ ను ఏర్పాటు చేశారు. మాస్టర్ పృథ్వితో కలిసి స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు కమ్యూనిటీ ఫ్రిడ్జ్ ప్రారంభించారు. ఫ్రిడ్జ్ ద్వారా పేదలకు కలిగే ప్రయోజనాలను, ఫ్రిడ్జ్ లో ఎటువంటి ఆహారాన్ని ఉంచాలి అన్న అంశాలను ఈ సందర్భంగా మాస్టర్ పృధ్వి వివరించారు. అనంతరం నిరుపేదలకి పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంపిణీ చేసిన పృధ్వి క్రీడాకారులు, చిన్నారులకు చాక్లెట్లు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, కమిషనర్ సింహాద్రి మనోహర్, టూ టౌన్ సీఐ హనీష్ తదితర ప్రముఖులు మీడియాతో మాట్లాడారు. చిన్న వయసులోనే మంచి ఆలోచనతో కమ్యూనిటీ ఫ్రిడ్జ్ ఏర్పాటుకు నాంది పలికిన వెనిగండ్ల పృధ్వీని అభినందించారు. నిత్య జీవితంలో మనం వృధా చేసే ఆహారాన్ని పదిమందికి ఉపయోగపడేలా కమ్యూనిటీ ఫ్రిడ్జ్ ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అన్నారు. అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు తినడానికి ఉపయోగపడే ఆహారాన్ని ఫ్రిజ్లో పెట్టాలని సూచించారు. ఆకలితో ఉన్నవారు వేనిగండ్ల కమ్యూనిటీ ఫ్రిడ్జ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడివాడ టిడిపి పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, వన్ టౌన్ సిఐ కొండపల్లి శ్రీనివాస్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబశివరావు, వెనిగండ్ల రామకృష్ణ, రంగ ప్రసాద్, లింగం చిట్టిబాబు, ఊకోటి శివాజీ, రాధాకృష్ణ, అందుగుల ఏసుపాదం, బొంబాయి శ్రీను, నిరంజన్, డొక్కుమాల శ్రీకాంత్, దొండపాటి మహేష్, వెనిగండ్ల ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి జాగృతి క్లబ్ గుడివాడకు అవార్డులు

### -క్లబ్ అధ్యక్షులు శేగు ప్రసాద్, సభ్యులకు ఆర్యవైశ్య సంఘం ప్రముఖుల అభినందనలు..



**గుడివాడ,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** ఆదివారం విజయవాడ పాయకా పురంలో మరకత శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన ప్రాంగణంలో జరిగిన జెట్ ట్రైనింగ్ సెమినార్ కార్యక్రమంలో జాగృతి క్లబ్ గుడివాడ కు క్లబ్ ప్రమాణ స్వీకారం రోజునే అంతర్జాతీయ అధ్యక్షులు వారి సహృద్భావ పర్యటన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఒక అవార్డు, అలాగే వ్యాపారస్తుల దినోత్సవం రోజు వ్యాపారస్తుల్ని ఘనంగా సత్కరించినందుకు మరి యొక అవార్డుని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వీరిని ఆర్యవైశ్య కళ్యాణమందిరం అధ్యక్షులు పోకూరి మోహన్ రావు, కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు జవ్వాజి గంగరాజు, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాటూరి రంగనాథ్ డిస్టిక్ కోఆర్డినేటర్ గాదె మోహన్ బాబు వాసవి క్లబ్స్ పిఆర్ఓ చిట్టూరి శ్రీనివాసరావు మరియు క్లబ్ సభ్యులు అధ్యక్షులు శేగు వెంకట ప్రసాద్ కార్యదర్శి కంతేటి హరినాధ బాబు కోశాధికారి వరద బాలాజీ లకు అభినందనలు తెలియజేశారు.

## గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల దినోత్సవం




**గుడివాడ,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని మంగళవారం ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత విధినిర్వహణలో అమరులైన వారికి ఘన నివాళులర్పించి అమరులైన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల క్షేమం బావిభారతం కోసం అహర్నిశలు శ్రమించే పోలీస్ శాఖలో పని చేయడం ఎంతో గర్వంగా ఉందని ఎస్సై కొనియాడారు. ఈ నివాళి కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరి అన్నపూర్ణ..

## పోన్నేబోయిన చెంచురామయ్య గండిపాలెం రిజర్వాయర్

## గండిపాలెం రిజర్వాయర్ @ 50

- 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న గండిపాలెం ప్రాజెక్టు.
- 1975 మార్చి 19న ప్రాజెక్టుకు శంకుస్థాపన.
- 16,ఎగరాల ఆయకట్టు 5 ఎకరాల అనధికార ఐకట్టు.
- 40 గ్రామాలకు ఉదయగిరి పట్టణానికి త్రాగునీటి సౌకర్యం.
- ఉదయగిరి కి అన్నపూర్ణగా ప్రసిద్ధి
- ప్రజల హృదయాలలో చెరగని ముద్ర చెంచురామయ్య యాదవ్




వర్ధిల్లుతోంది గండిపాలెం ప్రాజెక్టు



పొన్నెబోయిన చెంచు రామయ్య యాదవ్ , మాజీ ఎమ్మెల్యే, ఉదయగిరి



**నెల్లూరు,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** పొన్నేబోయిన చెంచురామయ్య గండిపాలెం ప్రాజెక్టుకు 1975 మార్చి 19వ తేదీన శంకుస్థాపన జరిగి ఈ 2025 మార్చి నాటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఉదయగిరి అంటే గతకాలపు రాచరికపు వాసనలే తప్ప భౌగోళికంగా, భౌతికంగా తీవ్రమైన కరువు కాటకాలతో వర్షాధారపు మీద ఆధారపడే మెట్ట ప్రాంతం. ఉదయగిరి, వరికుంటపాడు మండలాలలో ఎక్కడ చూసినా గతంలో బీడు భూములే కనిపించేవి. ఎర్ర మట్టి దిబ్బలతో తొండలు గుడ్లు పెట్టే భూములు గా ఉండేవి. ఊట బావులే ఆధారంగా వర్షాధారపు పంటలతో పంట దిగుబడులు దైవాధీనంగా ఉండేది. కొర్రలు, సజ్జలు, రాగులు అరకొరగా పండేవి. సజ్జన్నము,రాగి సంగటి తప్ప వరి అన్నము ఎరుగని ఎన్నో గ్రామాలు.... **-ఇదంతా గతం.**

1975 మార్చి 19న ఉదయగిరి మండలంలోని గండిపాలెం గ్రామం వద్ద పిల్లా పేరు వాగుపై1.88 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యంతో ప్రాజెక్టు నిర్మాణం మొదలైన తర్వాత ఉదయగిరి, వరికుంటపాడు మండలాల్లోని బీళ్లు, బంజరులన్నీ మాగాణులు,మెట్ట భూములుగా మారిపోయి తిండి గింజలతో పాటు పశుగ్రాసానికి కూడా కొరత లేకుండా పోయింది. రెండు మండలాల రైతాంగానికి, 40 గ్రామాల ప్రజల తాగునీటికి ఆయువు పట్టుగా నిలిచింది.గుట్టలు, ఎర్రమట్టి దిబ్బలతో పూర్తిస్థాయి జంగిల్ తో నిండి ఉన్న 16 వేల ఎకరాలు మాగాణి భూములుగా..5000 ఎకరాలు మెట్ట భూములుగా ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి ఉదయగిరి కి అన్నపూర్ణగా

**-చిరస్మరణీయుడు కీర్తిశేషులు చెంచురామయ్య యాదవ్**

సాగునీటి కల్పన, చెరువుల నిర్మాణాలే హామీలుగా 1972లో ఎమ్మెల్యేగా గెలిచిన పొన్నేబోయిన చెంచురామయ్య... 1975 మార్చి 19వ తేదీన గండిపాలెం ప్రాజెక్టు నిర్మాణానికి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చేతుల మీదుగా శంకుస్థాపన చేయించారు. ఉదయగిరి ప్రాంతం లో తీవ్రమైన కరువు పరిస్థితులను అధిగమించాలంటే సాగునీటి సౌకర్యాలు కల్పించడమే ప్రధానంగా గుర్తించిన చెంచురామయ్య ఉదయగిరి మండలంలోని గండిపాలెం గ్రామం వద్ద పిల్లా పేరు వాగుపై ప్రాజెక్టును నిర్మించాలని సంకల్పించి దృఢచిత్తంతో కంకణము కట్టుకొని ఐదు సంవత్సరాల పదవి కాలంలోనే బడ్జెట్ మద్దతుతో పాలనామోదం పొంది అనతి కాలంలోనే ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి గావించారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం ఈయన పడ్డ తపన, ఆరాటం, వ్యయ ప్రయాసలు నియోజకవర్గంలోని ప్రజలు ఇప్పటికీ హృదయపూర్వకంగా మాట్లాడుకుంటున్నారు.హామీలను నెరవేర్చుకునే క్రమంలో ఎన్నో ప్రయోజనాలను, అవకాశాలను తృణప్రాయంగా వదిలేసుకున్న ఆదర్శ ప్రజా ప్రతినిధిగా చెంచురామయ్య నిలిచారు.

ఆనాటి శాసనసభలో ఏకైక యాదవ్ మరియు బీసీ ప్రతినిధిగా మంత్రి పదవి అవకాశం అంది వచ్చినా పదవుల కన్నా ప్రాజెక్టు నిర్మాణమే ముఖ్యమని పెద్దల ముందు చెప్పడంతో.. ప్రజల పట్ల,రైతుల పట్ల చెంచురామయ్య కమిట్మెంట్ కు పార్టీ అధిష్ఠానమే ఆశ్చర్యపోయిందని అంటారు. గండిపాలెం ప్రాజెక్టు నిర్మాణం అనుమతి కోసం ఈయన తెచ్చే ఒత్తిడిని తట్టుకోలేక అప్పటి ముఖ్యమంత్రి, మంత్రులు ఎన్నోసార్లు విసిగించుకునే వారని మాజీ ముఖ్యమంత్రి లేదు నేదురుమల్లి జనార్దన్ రెడ్డి ఒక సభలో వెల్లడించారు. మట్టి విలువ, రైతులు విలువ తెలిసిన వ్యక్తిగా సాగునీటి కల్పన.. చెరువుల నిర్మాణాల కోసం తన పదవీ కాలాన్ని పూర్తిగా నియోజకవర్గానికి అంకితం చేశారు చించురామయ్య.ఈయన నిర్మించిన గండిపాలెం ప్రాజెక్టుకు వెలుగొండ జలాలు కూడా రావడం మొదలయితే మరింత ఆయకట్టు పెరిగి ఉన్న ఆయకట్టు స్థిరీకరింపబడి గండిపాలెం రిజర్వాయర్ ఉదయగిరి నియోజకవర్గానికి జీవనాడి కాబోతోంది.

# దళిత ద్రోహి జగన్..

- పేదలకు కార్పొరేట్ వైద్యం అందటం జగన్ కిష్టం లేదు...
- కల్తీ మద్యంతో 30 వేలమంది బలి....
- మద్యం కుంభకోణంతో 3,500 కోట్లు కొల్లగొట్టిన జగన్ ప్రభుత్వం..
- వైసీపీ నేతల మాఫియాలో జగన్ భాగస్వామి...కాదా?
- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



**అమరావతి,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందటం జగన్ కు ఇష్టం లేదని పిపిపి విధానాన్ని జగన్ వ్యతిరేకిస్తూ తమ కూటమి ప్రభుత్వంపై జగన్ విష ప్రచారం చేయడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్రంగా ఖండించారు. అమరావతిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ల పిపిపి విధానము పై జగన్ కుట్ర తో తమ కూటమి ప్రభుత్వంపై విషప్రచారం చేయటం దుర్మార్గమని ఆయన తీవ్రంగా ఖండించారు, పి పిపి విధాల వల్ల రాష్ట్రానికి 220 మెడికల్ సీట్లు పెరుగుతాయని పేద మధ్య తరగతి విద్యార్థులు లాభం పొందుతారని ఆయన తెలిపారు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసులు నకిలీ మద్యం తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకున్నామని, ఇప్పటికే పలువురిని అరెస్టు చేశామని, ఇలాంటి చట్ట విరుద్ధ చర్యలపై ప్రభుత్వం కఠిన వైఖరిని అవలంబిస్తోందని ఆయన తెలిపారు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆదేశాల మేరకు కల్తీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న టీడీపీ నాయకులు దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, కట్టా సురేంద్రనాయుడులను పార్టీ నుండి సస్పెండ్ చేసి, తగిన విచారణ చేపట్టాలని నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇది కూటమి నిబద్ధతకు నిదర్శనమని, ఎవరో ఎక్కడో తప్పు చేస్తే దాన్ని ప్రభుత్వానికి, పార్టీకి అంటగట్టేలా వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని వాస్తవాలను వక్రీకరించి జగన్ మద్యం కుంభకోణంలో కొండత దోపిడీని కప్పిపెట్టుకొనే కుట్ర నాటకం ఆడుతున్నారని ఆయన విమర్శించారు. వైసీపీ హయాంలో జంగారెడ్డిగూడెంలో కల్తీ నాటు సారా తాగి 27 మంది పేదలు ప్రాణాలు పోతే వారిపై చర్య తీసుకోకుండా జగన్ సమర్ధించాడని కనీసం వారిని పరామర్శించలేదని తెలుగుదేశం పార్టీ అధినేత ఆనాటి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జంగారెడ్డిగూడెం వెళ్లి బాధితులను పరామర్శించి ఒక్కొక్కరికి ఐదు లక్షలు నష్టపరిహారం అందించారని ఆయన తెలిపారు, విజయవాడలో మీ పార్టీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు సంబంధించిన బార్ లో కల్తీ మద్యం వల్ల 6 గురు చనిపోతే జగన్ సమర్థించారని. వైసీపీ నేత మల్లాది విష్ణుని ఎందుకు ఆనాడు సస్పెండ్ చేయలేదని, నేడు చిత్తూరు జిల్లా వెదురు కుప్పంలో వైసిపి నేత డైరెక్షన్లో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి అల్లర్లు సృష్టించేందుకు వైసిపి నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని జగన్ ఎందుకు సస్పెండ్ చేయలేదని ఆయన జగన్ పై ఆయన విరుచుకుపడ్డారు. కాకినాడలో దళిత డ్రైవర్ సుబ్రమణ్యమును ఎమ్మెల్సీ అనంతబాబు అతి దారుణంగా కిరాతకంగా చంపి డోర్ డెలివరీ చేస్తే కనీసం జగన్ ఆయనను సస్పెండ్ చేయకపోగా ఆయనకు మద్దతు పలికాడని ఆయన తీవ్రంగా మండిపడ్డారు మీకు మద్యం మాఫియాలో భాగస్వాములు కాబట్టి కదా? అని ఆయన ప్రశ్నించారు. కల్తీ మద్యంలో నిందితులుగా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని వైసీపీ పార్టీ నుంచి జగన్ రెడ్డి ఎందుకు సస్పెండ్ చేయలేదని అయిన మీరు మద్యం మాఫియాలో భాగస్వాములు కాబట్టి జే బ్రాండ్ల మద్యంలో విషపూరిత పదర్థాలు ఉన్నట్టు చెన్నై, బెంగళూరుతోపాటు అమెరికాలోని ప్రముఖ ల్యాబ్ లు నిర్ధారించాయని, అయినా జగన్ ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోలేదు? మీరు మద్యం మాఫియాలో భాగస్వాములు కాబట్టి కాదా అని ఆయన విమర్శించారు. జగన్ పాలనలో జంగారెడ్డి గూడెంలోనే కల్తీ నాటుసారా తాగి 27 మంది పేదల ప్రాణాలు పోతే వారిపై చర్యలు తీసుకోకుండా సమర్థించారని వైసిపి హయాంలో మద్యం రేట్లు పెంచడం వల్ల మద్యానికి బానిసైనా వ్యక్తులు శానిటైజర్ త్రాగి 48 మంది చనిపోయారని ఆయన విమర్శించారు. గత ఐదేళ్లు కల్తీ మద్యంతో దోచుకున్న డబ్బులతో ఆఫ్రికాలో సునీల్ రెడ్డి, చెవిరెడ్డి, ద్వారంపూడి, వైసిపి నేతలు వ్యాపారా సామ్రాజ్యాలు నెలకొల్పుకున్నారని అన్నారు. వారి యొక్క ఆఫ్రికా నేరాలను చంద్రబాబుకు అంటగట్టి సాక్షిలో బ్యానర్ ఐటమ్ గా వస్తే నమ్మటానికి ఆంధ్రులు అమాయకులు కాదని ఆయన అన్నారు. జగన్ ఐదేళ్ల పాలల్లో విషపూరిత మద్యం తయారుచేసి 3500 కోట్ల రూపాయలు కొల్లగొట్టారని ఆయన మండిపడ్డారు. జగన్ రెడ్డి పాలన లో మద్యం తాగిన వారు నరాల వ్యాధి, కిడ్నీ వ్యాధులు, కలేయ వ్యాధులతో 30 వేల మంది పేదలు మరణించారని ఆయన వివరించారు. అలాగే విషపూరిత మద్యం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 35 లక్షల మంది ఆరోగ్యాలు ధ్వంసమయ్యాయుని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో జగన్ పాలనలో 40 లక్షల బెల్ట్ షాపులు నడిచాయని, కూటమి ప్రభుత్వంలో బెల్ట్ షాపులు నడిపిన వారిపై ఐదు లక్షల జరిమానా విధించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పాతర్ల రమేష్ తెలియజేశారు.

## ఆర్థిక వనరుల సమీకరణపై కార్పొరేషన్ దృష్టి

### -ప్రత్యేక అధికారి, కలెక్టర్ షాన్ మోహన్



**కాకినాడ, అక్టోబరు 21 (వార్తాప్రభ) :** కాకినాడ నగర పాలక సంస్థ ఆర్థిక వనరులు సమీకరణపై ప్రత్యేక దృష్టి సారించామని నగరపాలక ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి పేర్కొన్నారు. కాకినాడ నగరంలో ఖాళీ స్థలాల పన్నులు, ప్రకటనల హోర్డింగులు ఏర్పాటు చేసుకుని పన్నులు వసూలు చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. నగరంలో ఉన్న తొమ్మిది పార్కుల నిర్వహణను బయటి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి వారు ఆదాయం సమకూర్చుకోవడంతో పాటు కార్పొరేషన్కు తగిన ఆదాయం వచ్చే విధంగా ఈ విధానాన్ని తీసుకొస్తున్నామని కలెక్టర్ చెప్పారు. మంగళవారం కాకినాడలోని శారదాంబ గుడి వద్ద ఉన్న నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ విలేకరులతో సమావేశం నిర్వహించారు. కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో ఇంటి పన్నులు, హోర్డింగ్స్ వంటి వాటిపై ఆదాయాన్ని సమీక్షిస్తామని చెప్పారు. అలాగే నగరపాలక సంస్థలో ఖాళీగా ఉన్న స్థలాలలో చెత్త పేరుకుపోయిందని అక్కడ అనేక అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని వాటిని శుభ్రం చేయని ఆ స్థలాల యజమానులకు నోటీసులు ఇస్తామన్నారు. వారు స్పందించని పక్షంలో ప్రభుత్వ భూమిగా రికార్డులో నమోదు చేస్తామని చెప్పారు. కాకినాడ నగరంలో తొమ్మిది పార్కులు నిర్వహణ నిమిత్తం సంస్థకు లేదా వ్యక్తులకు దత్తత ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని దీనికి ఎవరైనా ముందుకు వస్తే తనకు తెలియజేయాలన్నారు. నవంబర్ 25వ తేదీ నుంచి లోగా స్పందించాలని లేని పక్షంలో తామే స్వయంగా క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఖాళీ స్థలాలను స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. అంతేకాక ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో చిరు వ్యాపారం చేసుకునే వారికి అవకాశం కల్పించి అక్కడ వారు జీవించేలా అవకాశం కల్పించి కొన్ని నియమాలతో కూడిన బాధ్యతలను అప్పగిస్తామని చెప్పారు. సురేష్ నగర్ పార్కులో స్విమ్మింగ్ పూల్, జగన్నాధపురం వార్ఫ్ రోడ్డులో ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేస్తున్నామని దీని నిర్వహణ నిమిత్తం తనకు నేరుగా గాని లేదా నగరపాలక సంస్థ కార్యాలయంలో లిఖితపూర్వకంగా తెలియజేయాలని కలెక్టర్ షాన్ మోహన్ కోరారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, సహాయ కమిషనర్ కే శ్రీనివాసరావు, కార్పొరేషన్ ఎస్ఇ పి వెంకట్రావు, మున్సిపల్ ఆరోగ్యాధికారి దళే పృధ్వి చరణ్, డిసిపి ఎం కృష్ణారావు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని పేదలందరికీ హౌసింగ్ స్కీమ్ వర్తింప చేయండి

### -కేంద్ర మంత్రికి బాపట్ల ఎంపీ తెన్నేటి వినతి



**న్యూఢిల్లీ,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** కేంద్ర గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాలు , విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ని దీపావళి పండుగ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. ఈ సమావేశంలో బాపట్ల పార్లమెంట్ పరిధిలోని ఇల్లు లేని పేదలు అందరికి హౌసింగ్ స్కీమ్ వర్తింపచేయాలని కోరటం జరిగింది. అదేవిధంగా విద్యుత్ శాఖకు సంబంధించి బాపట్ల పార్లమెంట్ పరిధిలో విద్యుత్ ప్రాజెక్ట్ ఒకటి ఏర్పాటు చేయవలసిందిగా కోరటం పార్లమెంట్ సభ్యునిగా అభ్యర్థించటం జరిగింది. ఈ ప్రాజెక్ట్ గురించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటాము అని మంత్రి చెప్పి ఉన్నారు. ఈ ప్రాజెక్ట్ వస్తే గ్రిడ్ కనెక్టివిటీ వచ్చి ప్రత్యక్ష మరియు పరోక్ష ఉద్యోగ అవకాశాలు వస్తాయి.

## ధాన్యం కొనుగోళ్ళపై అధికారులకు కలెక్టర్ సూచనలు..



**పెనుగంచిప్రోలు,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో మంగళవారం పర్యటించిన కలెక్టర్ జి. లక్ష్మి శ ఎన్ ఈ ఓ కార్యాలయం లో అధికారులతో సమావేశం అయిన్నారు, రైతు లకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనేదాన్యాని విక్రయించే విధంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. 7337359375 నంబర్ కు వాట్సాప్ చేస్తే రైతు లకు ఉచితంగా గన్నీ బ్యాగులు పంపబడుతాయని కలెక్టర్ జి. లక్ష్మి శ తెలియజేశారు..

## కలెక్టర్ ఇంట హరిత దీపావళితో ఆనంద హేళ





**విజయవాడ,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** సోమవారం రాత్రి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ విడిది కార్యాలయంలో హరిత దీపావళితో ఆనందోత్సా హలు వెల్లివిరి శాయి. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు, దీప కాంతుల వెలుగులో పండగను ఉత్సాహం గా జరుపుకున్నారు. పర్యావర ణహిత దీపావళిని జరుపుకుంటూ ఆదర్శవంతంగా నిలిచారు. పర్యావరణ పరిరక్షణకు, మానవ ఆరోగ్యానికి రెండింటికీ స్వచ్ఛమైన గాలి అత్యంత అవసరమని.. వాయు కాలుష్యాన్ని కట్టడి చేయడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరముందని, అధికారులు కూడా పర్యావరణానికి హానికలిగించే టపాసులకు దూరంగా ఉండాలని, తాను కూడా హరిత దీపావళిని జరుపుకుంటానని ఇటీవల క్లీన్ ఎయిర్ ఇతివృత్తంతో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ లక్ష్మీశ కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం హరిత దీపావళిని జరుపుకుని ఆదర్శవంతంగా నిలిచారు.

## పైథాన్ విత్ ఏఐ సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం




మైలవరం,**అక్టోబరు** 21 (వార్తాప్రభ) :స్థానిక డా.లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం మరియు ఎక్సెల్ ఆర్ (EXCEL R%) సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున పైథాన్ విత్ ఏఐ (python with AI) అనే సర్టిఫికెట్ కోర్సు మంగళవారం ప్రారంభమైయ్యింది.ఈ కార్యక్రమా నికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. ఇల్లా రవి మాట్లాడుతూ ఇలాంటి కోర్సులు విద్యార్థుల పరిశోధన దృక్పథాన్ని పెంచుతాయని అలాగే python భాష ప్రస్తుత టెక్నాలజీ ప్రపంచంలో అత్యంత ప్రాచుర్యం పొందిందిగా నిలిచింద న్నారు.దీనిలో కూడిన AI పరిజ్ఞానం విద్యార్థులకు ఉద్యోగ అవకాశా లను విస్తృతంగా అందిస్తుందని పేర్కొన్నారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పురంశెట్టి రంగారావు మాట్లాడుతూ AI యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని అన్ని గ్రూపుల విద్యార్థులకు దీనిని కామన్ సబ్జెక్ట్ గా పెట్టడం జరిగిందని తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగ అధిపతి డా.యన్. వెంకటాద్రి మాట్లాడుతూ ఈ కోర్సు ద్వారా విద్యార్థులు ప్రోగ్రామింగ్ తో పాటు డేటా ఎనాలిసిస్, ప్రాజెక్ట్ డెవలప్మెంట్ వంటి అంశాలలో ప్రావీన్యం సాధిస్తారని తెలిపారు.ఈ ఐదు రోజులు సర్టిఫికెట్ కోర్సును ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించ నున్నామని తెలియచేశారు.ఈ కార్యక్రమానికి కళాశాల కామర్స్ అధ్యాపకులు డా.యం. శ్రీనివాసరావు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు మరియు ఎక్సెల్ ఆర్ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.

## యల్.బి.ఆర్.సి.ఈ లో ముగిసిన ఎంటర్ ప్రెన్యూర్ షిప్ కమ్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్








**మైలవరం,అక్టోబరు 21 (వార్తాప్రభ) :** స్థానిక యల్.బి.ఆర్.సి.ఈ లో APMSME డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంటర్ ప్రెన్యూర్ షిప్ కమ్ స్కిల్ డెవలప్మెంట్ వర్క్ షాప్ మంగళవారం ముగిసింది.ఆంధ్రప్రదేశ్లోని ఎన్టీఆర్ జిల్లాలో ప్రారంభించిన MSME పెర్ఫార్మెన్స్ రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ (RAMP) పథకం కింద ఎంటర్ ప్రెన్యూర్షిప్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (E-SDP) ను ప్రపంచ బ్యాంకు మద్దతు తో APMSME డెవలప్మెంట్ కార్పొరేషన్, మంగళగిరి, మరియు విశాఖపట్నంలోని MSME టెక్నాలజీ సెంటర్, MSME మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ సొసైటీ సహకారం తో అమలు చేస్తోంది.ఈ పథకాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎన్టీఆర్ జిల్లా డీఐసీ జి ఎం మధు పర్యవేక్షణలో E-SDP లు నిశితం గా పరిశీలించి ఈ కార్యక్రమాన్ని మైలవరం పట్టణంలోని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించడానికి అనుమతించారు. నాలుగు వారల పాటు జరిగిన వర్క్ షాప్ అక్టోబర్ 21వ తేదీ మంగళవారం ముగిసినది. ఈ ముగింపు కార్యక్రమానికి విశాఖపట్నంలోని MSME టెక్నాలజీ సెంటర్ శిక్షణ అధిపతి అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. మురళీ కృష్ణ నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల (MSME) మంత్రిత్వ శాఖ ద్వారా అమలు చేయబడే ఒక శిక్షణా కార్యక్రమం అని, ఇది నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత నైపుణ్యాలను మెరుగుపరచడానికి రూపొందించబడిందని,ఈ వర్క్ షాప్ లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను 4 వారాల పాటు శిక్షణ ఇచ్చామని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ యువతను వ్యవస్థాపకత మరియు ప్రత్యామ్నాయ కెరీర్ల వైపు ప్రేరేపించడం.అలాగే నిర్మాణాత్మక శిక్షణా మాడ్యూళ్ల ద్వారా సాంకేతిక మరియు సాఫ్ట్ నైపుణ్య అభివృద్ధిని అందించడం వల్ల విద్యార్థులు కొత్త స్టార్ట్ అప్స్ లను ప్రారంభించడానికి,ఉన్న వ్యాపారాలను అభివృద్ధి చేయడానికి మరియు ఉపాధిని పెంచడానికి వీలు కల్పించడం కోసం రూపొందించబడ్డాయని తెలియజేశారు. ఇటువంటి వర్క్ షాప్ లను విద్యార్థిని,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవా లని కోరారు.ఈ స్కీం కింద లకిరెడ్డి బాలిరెడ్డి కళాశాల ఆఫ్ ఇంజనీరింగ్ లో మొత్తం ఎనిమిది E-SDP వర్క్షాప్లు ప్రారంభమయ్యాయి. ఎన్టీఆర్ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల నుంచి 240 మందికి పైగా నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ డా. కె. అప్పారావు, డీన్ (ఇండస్ట్రీ రిలేషన్స్)డా.వి.సూర్యనారాయణ వివిధ విభాగాల విభాగాధిపతులు జిల్లాలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మరియు APMSME డెవలప్మెంట్ కార్పొరేషన్, మంగళగిరి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188